VISALAANDHRA VIJAYAWADA Phone No. 876

1 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ శుక్రవారం చైత్రం 28-1880 [ఏప్రిల్ 18-1958] * సంచిక 28

అధ్యక్షుని పాలనపై టెబనాన్ అంతటా అసంతృప్తి జ్వాలలు

బీరూట్, ఏప్రిల్ 16

తను మరో 6 సంవత్సరాలపాటు అధికారంలో వుండేందుకు అనువుగా టెబనాన్ అధ్యక్షుడు కామిల్ చామూన్ రాజ్యాంగ చట్టాన్ని సవరిస్తున్నట్లు వెలువడిన వార్తలపై నేడు టెబనాన్ అంతటా అసంతృప్తి ఏర్పడినట్లు వార్తలు.

పెరూలో 40 వేలమంది కార్మికుల సమ్మె

పెరింగ్, ఏప్రిల్ 15

దక్షిణ అమెరికాలోని పెరూలో 40 వేలమంది కార్మికులు సమ్మె సాగిస్తున్నట్లు పెరూ రాజధాని లైమా నుంచి వచ్చే వార్తలు తెల్పుతున్నాయని నవజైనా వార్తాసంస్థ పేర్కొంటూ.

పెరూ రాష్ట్రంలోని పెద్ద నగరాల్లో ద్వితీయ స్థానం వహిస్తున్న అరీక్విపా నగరంలోని 15 వేలమంది కార్మికులు గురువారం నాడు సాధారణ సమ్మె ప్రారంభించారు.

మాస్కోలో నాలుగు అగ్రరాజ్యాల రాయబారుల సమావేశం

సోవియట్ సూచనకు ఆమోదంతెల్పుతూ పశ్చిమ రాజ్యాలు జవాబుపంపినట్లు వార్త

దేవీకుళం ఉపఎన్నిక

కమ్యూనిస్టు అభ్యర్థిగా తిరిగి శ్రీమతి రోశమ్మ పున్నూస్

తిరువనంతపురం, ఏప్రిల్ 16

కేరళ శాసనసభకు దేవీకుళం నియోజకవర్గంనుంచి జరగే ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీమతి రోశమ్మ పున్నూస్ పోటీ చేస్తారని కేరళ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. గోవిందన్ నాయర్ నేడిక్కడ ప్రకటించారు.

కేరళ జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. కె. నాయర్ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

కేరళ నామినేషన్లకు ఆఖరు తేదీ.

ముక్కోణపు పోటీ

తిరువనంతపురం, ఏప్రిల్ 16

కేరళ శాసనసభకు దేవీకుళం నియోజక వర్గంనుంచి జరుగుతున్న ఉపఎన్నికలో రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ అభ్యర్థికూడా పోటీచేస్తారని ఆ పార్టీ నాయకుడు శ్రీ టి. కె. దివాకరన్ ప్రకటించారు. అందువల్ల ఈ ఉప ఎన్నికలో ముక్కోణపు పోటీ తప్పనట్లేనని అనుకోవచ్చు.

గత ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థికి 33,809 ఓట్లు, కాంగ్రెసు అభ్యర్థికి 24,127 ఓట్లు, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ అభ్యర్థికి 6,530 ఓట్లు పోలైనవి. (ఎ. పి. ఎ.)

పరిస్థితి ఆశాజనకమని బ్రిటిష్ రాయబారి ప్రకటన

పారిస్, ఏప్రిల్ 16

శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు సాగించే నిమిత్తం రాయబారుల స్థాయిలో సోవియట్ యూనియన్‌తో రేపు మాస్కోలో సంప్రతింపులు ప్రారంభించటానికి పశ్చిమ రాజ్యాలు అంగీకరించాయి.

బ్రిటను, ఫ్రాన్స్, అమెరికా దేశాలు మూడూ ఇందుకు తమ అంగీకారాన్ని తెలుపుతూ వ్రాసిన జవాబులను ఇవ్వాళే మాస్కోలో సోవియట్ ప్రభుత్వానికి అందజేసినట్లు ఫ్రెంచి ప్రభుత్వవర్గాలవారు వెల్లడించారు.

ఏప్రిల్ 17 వ తేదీన సోవియట్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల రాయబారులు సమావేశమై శిఖరాగ్ర సభను గురించి చర్చలు ప్రారంభించాలని సూచిస్తూ సోవియట్ ప్రభుత్వం పశ్చిమ రాజ్యాలకు లోగడనే లేఖలు వ్రాసిన విషయం పాఠకులకు విదితమే.

రాయబారుల సమావేశంలో చర్చనీయాంశాలను గురించి రష్యాకు, పశ్చిమ దేశాలకు మధ్యగల అభిప్రాయ భేదాలను తగ్గించేందుకు రేపు ప్రారంభమయ్యే రాయబారుల సభలో మొట్టమొదట చర్చించాలని కూడా పశ్చిమరాజ్యాలు తమ లేఖలలో సూచించినవని లండన్ నుంచి వచ్చిన వార్త తెల్పుతోంది.

బ్రిటిషు రాయబారి మాస్కో పయనం

బ్రిటిషు రాయబారి సర్ పెట్రిక్ రీలీ అనుకొన్న దానికన్నా ఒకరోజు ముందుగానే లండన్ నుంచి నేడు మాస్కోకుబయలుదేరారు. లండన్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఆయన ఇలా చెప్పారు:

"శిఖరాగ్ర చర్చలు సంభవం చేసేందుకు మనశక్తివంచన లేకుండా పాటుబడాలి. ఈ విషయంలో మనకన్నా రష్యా ముందంజ వేస్తోంది. పరిస్థితి చాలా ఆశాజనకంగా వుంది. అంతా కష్టపడి కృషి చేయవలసిన సమయం ఇది."

శిఖరాగ్ర సమావేశం

మాక్మిలన్, అడినోవర్‌ల చర్చలు

లండన్, ఏప్రిల్ 16

నేడిక్కడ బ్రిటిష్ ప్రధానమంత్రి బసలద్ద (డౌనింగ్ స్ట్రీట్) జరిగిన సమావేశంలో ప్రాక్పశ్చిమదేశాల శిఖరాగ్ర సమావేశం విషయమై బ్రిటిష్ ప్రధానమంత్రి మాక్మిలన్, పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినోవర్‌ల మధ్య సాధారణ ఒడంబడిక కుదిరినట్లు లండన్ నుంచి వార్తలు తెల్పుతున్నాయి.

ఉభయులమధ్యా సంభాషణలు దాదాపు 2 గంటలపాటు కొనసాగాయి. శిఖరాగ్ర సమావేశం విషయమై రేపుకూడ చర్చ జరుగుతుందని ఒక బ్రిటిష్ అధికారి తెల్పారు.

జర్మనీ ఏకీకరణ సమస్యకూడా శిఖరాగ్రసమావేశ ఎజెండాలో చేర్చాలనే పశ్చిమజర్మనీ దృక్పథాన్నికూడా మాక్మిలన్, అడినోవర్‌ల చర్చలలో ఒక భాగంగా వున్నట్లు యిక్కడి అభిజ్ఞవర్గాలవారి వార్తలు తెల్పుతున్నాయి.

మాస్కోలో ప్రారంభమైన విదేశాంగ మంత్రుల సమావేశంలోనే దీర్ఘకాలం గడపడం తమకు సాధ్యంకాదు కాబట్టి, శిఖరాగ్ర సమావేశ చర్చనీయాంశాల విషయమై మాస్కోలోని దౌత్యవర్గాలవారే చర్చించాల్సి వుంటుందని పశ్చిమ రాజ్యాల వారన్నట్లు లండన్‌నుంచి వార్తలు తెల్పుతున్నాయి.

శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలన్నీ ఏప్రిల్ 17 న మాస్కోలో దౌత్యవర్గాల ద్వారానే ప్రారంభం కావాలని సోవియట్ రష్యా ఏప్రిల్ 11 న వ్రాసిన లేఖకు నేడు మూడు పశ్చిమ రాజ్యాలు-బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ - సమాధానమిచ్చాయి. మార్చి 19 న పశ్చిమ రాజ్యాలవారు పంపిన జాబులకు సమాధానంగా శిఖరాగ్ర సమావేశానికి దౌత్యవర్గాలవారు చేసే సన్నాహాలన్నీ ఏప్రిల్ ఉత్తరార్థంలో మాస్కోలో జరగాలని, యివి విదేశాంగమంత్రుల సమావేశానంతరం జరగాలని సోవియట్ రష్యా తెలిపింది.

రాయబారులసభ ప్రారంభం

మాస్కో, ఏప్రిల్ 16

శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు సాగించే నిమిత్తం రేపు రాయబారుల సమావేశం ప్రారంభం కావాలన్న సోవియట్ ప్రతిపాదనకు పశ్చిమ రాజ్యాలిచ్చిన జాబుపుర స్కరించుకుని నేటిరాత్రి మాస్కోలో బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ రాయబారులమధ్య సంభాషణలు ప్రారంభమైనాయి.

మాస్కో సంభాషణలు ఏప్రిల్ 17 న ప్రారంభం కావాలని లోగడ రష్యా ప్రతిపాదించినా, నేటిరాత్రి విదేశాంగ కార్యాలయం మూసివేసే సమయానికి పశ్చిమరాజ్యాల జాబులు రాకపోవడంతో సోవియట్ అధికారులకి సమాధానమిచ్చే అవకాశం లేకపోయింది.

శిఖరాగ్ర సమావేశ సన్నాహాల విషయమై మూడు పశ్చిమదేశాల రాయబారులమధ్యా, సోవియట్ ప్రతినిధులమధ్యా సంయుక్తంగా దౌత్యసంప్రదింపులు సాగాలని పశ్చిమ దేశాల జాబుల్లో వున్నట్లు భావించబడ్డింది.

పశ్చిమ దేశాల రాయబారులతో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితోను ప్రత్యేక చర్చలు జరపడానికి కూడా రష్యా అభిలషిస్తున్నట్లు భావించబడ్డింది.

ఆంధ్ర సోషలిస్టు పార్టీకొత్తఅధ్యక్షుడు

శ్రీ అయినంపూడి చంద్రధర్ ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఇటీవలనే రాష్ట్రసభకు ఎన్నుకోబడిన శ్రీ అయినంపూడి చంద్రధర్ ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడుగా గత వారాంతంలో బొబ్బిలిలో జరిగిన పార్టీ మహాసభలో ఎన్నుకోబడ్డారు.

శ్రీ యల్. నారాయణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఈ క్రింది 15 మంది ఎన్నుకోబడ్డారు:

శ్రీయుతులు యస్. వి. ఆర్. జి. నరసింగరావు, వి. యస్. మహాదేవ సింగ్, పి. వి. జి. రాజు, గుత్తా రామారావు, వి. నరసింగరావు, కె. రాజమల్లు, వి. కృష్ణస్వామి నాయుడు, వి. పారన్న, యమ్. సత్యనారాయణరాజు, డి. యస్. రెడ్డి, యస్. సన్యాసి అప్పారావు, కె. వి. యస్. పద్మనాభరాజు, టి. వెంకటేశ్వరరావు, భాట్టం శ్రీరామమూర్తి, యమ్. వై. యస్. రావు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి సరిహద్దు దాటివచ్చిన పాకిస్తానీలు స్వదేశానికి తిరిగిపోయారు.

'సోవియట్ ఏకపక్ష చర్య రాజకీయ చరిత్రలోనే అపూర్వ విషయం'

మాస్కో రేడియో విలేఖరి కిచ్చిన ఇంటర్వ్యూలో రాజాజీ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఇతరులతో నిమిత్తంలేకుండా తనకు తానుగా అణ్వస్త్ర పరీక్షల్ని నిలుపుదలచేస్తూ సోవియట్ తీసుకున్న చర్యపట్ల అమెరికా, దాని మిత్రరాజ్యాల ప్రవర్తన తన కాళాధరం కల్గించిందని మాస్కో రేడియో విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి చెప్పారు.

ఈ ఇంటర్వ్యూ మద్రాసులో ఏప్రిల్ 8 న జరిగింది. కొద్దిరోజుల క్రితం ఈ ఇంటర్వ్యూని మాస్కో రేడియో ప్రసారం చేసింది. దాన్ని ప్రముఖ టాస్ వార్తాసంస్థ యిక్కడి పత్రికలవారికందించింది.

ఆ ఇంటర్వ్యూలో శ్రీ రాజగోపాలాచారి సోవియట్ చర్యని అభినందిస్తూ "ఏకపక్ష చర్య అనేది రాజకీయ చరిత్రలోనే అపూర్వం" అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: నేడు సోవియట్ చర్యపై కొందరు వెలిబుచ్చుతున్న కుళంకుషలేవున్నా తనంత తానుగా సోవియట్ తీసుకున్న ఏకపక్ష చర్యయొక్క ప్రభావాని కేదీ అడ్డులేదు. అనుకోకుండా సోవియట్ తీసుకున్న సత్రమ చర్యవల్ల ఏర్పడ్డ మానసిక సంక్షోభం యొక్క బాహ్యలక్షణాలే పశ్చిమదేశాలవారి అసంతృప్తి వైఖరికి కారణం. అయితే కొంతకాలం తర్వాత ఈదేశాలవైఖరిలో ఆరోగ్యకర పరిణామాన్ని మనం చూడగలం. అంచేత కొందరు సంశయాత్ములు చేసే కొలిప్రకటనలకు మనం మోసపోరాదు.

అనూయలాంటిదేదో ప్రస్తుతం గోచరిస్తోంది. దీనిస్థానే త్వరలోపోటీ ప్రారంభ మవుతుంది. ఏకపక్షచర్య తీసుకొన్న పక్షంవారికి(సోవియట్‌కి) మాత్రం ఓర్పు, సహనం వుండాలి. తద్వారా నైతికంగా సాధించిన ఉన్నత స్థానాన్నికూడా సోవియట్ నిలుపుకోవాలి. అటువంటప్పుడు ఒక వేళ ఇతర్లు సోవియట్ చర్యనిగురించి నిరాకరించి, తమ అణ్వస్త్ర పరీక్షల్లోనే మునిగిపోదల్చుకుంటే వారికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయంపదింతలుగా పెరుగుతుంది. నిజంగా ఈ భూభాగంమీద నివసిస్తున్న ప్రజానీకం యొక్క అసంతృప్తి జ్వాలలు తారాపథాని కంటుతాయనడంలోసందేహంలేదు. అమెరికానుకన్యూఢంగా ప్రవర్తించి అణ్వస్త్ర పరీక్షల్ని కొనసాగిస్తూ వుండి, అప్పటికీ రష్యా పరీక్షల్ని కొనసాగించక పోయినట్లయితే - సోవియట్‌కి దక్కీర్తి నద్దిశలావ్యాపించి నేడు మనం చూస్తున్న సంకుచిత స్వభావాన్ని పటాపంచలు చేస్తుంది. అప్పుడు అమెరికా ప్రజానీకం 'సంకుచిత స్వభావాన్ని విసర్జించి ఏదైనా ఉత్తమకార్యాన్ని చేపట్టండి' అని తమ ప్రభుత్వాన్ని వొత్తిడి చేస్తారని శ్రీ రాజగోపాచారి అన్నారు.

అణ్వస్త్రాల నిషేధంపై అంతర్జాతీయ ఒడంబడిక అవసరమని కృశ్చేవ్

మాస్కో, ఏప్రిల్ 16

అన్నిరకాల అణ్వస్త్రపరీక్షల్ని నిషేధించడంతో మొత్తం అణ్వస్త్రాల ఉత్పత్తి-నిల్వల్ని, వాటివినియోగాన్ని నిషేధించడంపై ఒక అంతర్జాతీయ ఒడంబడిక జరగడానికి అవకాశ మేర్పడుతుందని నేడు సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల్ని నిలుపుదల చేస్తూ ఇటీవల సోవియట్ తీసుకున్న చర్యకి అభినందన తెల్పుతూ జపనీస్ కాన్సిల్‌వారు పంపిన సందేశానికి సమాధానమిస్తూ ప్రధాని కృశ్చేవ్ పైవిధంగా అన్నారు.

అలహాబాద్ కంటోన్మెంటుబోర్డు ఎన్నికల్లో కలభా జరిగింది. 10 మంది గాయపడ్డారు. కొన్ని దుకాణాలూ, 8 ఇళ్ళూ లూటీ అయాయి.

తెలంగాణా ఉపాధ్యాయులనిరాహార దీక్ష వాయిదా

సంఘ కార్యవర్గ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 16

రేపు ఏప్రిల్ 17 వ తేదీనుండి తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ స్కూళ్ళలోని ఉపాధ్యాయులు ప్రారంభించదలచిన నిరాహారదీక్షను హైదరాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కేంద్రకార్యాచరణ సంఘంవారు వాయిదా వేయడానికి నిశ్చయించారని సంఘ కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డిగారు నేడు పత్రికలవారికి తెలిపారు.

తమ కోర్కెలను సానుభూతితో పరిశీలించాలనుని ముఖ్యులు శ్రీ రంగారెడ్డి, నరసింగరావుగార్లు యిచ్చిన వాగ్దానాన్ని అనుసరించి ఈ చర్య తీసుకొన్నామని ఆయన చెప్పారు.

ఆంధ్ర సోషలిస్టుపార్టీ పునర్నిర్మాణం

నిర్మాణ సమస్యలపై పార్టీ మహాసభ తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 16

సోషలిస్టుపార్టీని తిరిగి పటిష్టం చేయడానికిగాను ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టుపార్టీ మహాసభ ఎనిమిది అంశాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని అంగీకరించింది.

నిర్మాణ సమస్యలపై చేసిన తీర్మానం యిప్పుడు పత్రికలవారికి విడుదల చేశారు.

గత జనరల్ ఎన్నికల అనంతరం పార్టీవ్యవహారాల్లో ఏర్పడిన దుస్థితికి ఆ తీర్మానంలో ఆందోళనను వ్యక్తపరిచారు. పార్టీసభ్యత్వం పడిపోయింది. పార్టీయూనిట్లు అన్ని దశల్లోనూ దాదాపు పనిచేయడం మానివేశాయి. పార్టీసభ్యులలో చాలమందికి అసంతృప్తి ఏర్పడింది. ఇది నిజంగా విషాదకరమైన విషయం. నాయకులమధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి. తత్ఫలితంగా సోషలిస్టులమధ్య తగాదాలు ప్రారంభమయ్యాయి.

అందువలన పార్టీని తిరిగి పటిష్టం చేసుకోనేందుకుగాను వచ్చేయేడాదిలో ఎనిమిది అంశాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని అమలు జరపాలని ఆ తీర్మానం కోరింది. పార్టీలో 40 వేల మంది సభ్యులను చేర్చుకోవాలి. కనీసం 10 జిల్లా యూనిట్లనన్నా ఏర్పరచాలి. 45 నియోజకవర్గాల కమిటీలను ఏర్పరచాలి. వ్యవసాయ కూలీ, క్రేడ్ యూనియన్ కార్యకర్తలను తయారుచేసుకోవాలి.

పన్ను ఎగవేతదార్ల పేర్లు ప్రకటించండి

లోక్‌సభలో శ్రీ నాగిరెడ్డి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 రెడ్డిగారు కోరారు.

రెండో పంచవర్ష ప్రణాళికను జయప్రదం చేయటానికి దేశప్రజలలో ఆత్మవిశ్వాసాన్నీ, సహకార, సద్భావాలనూ సృష్టించాలని ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ అశోక మెహతా నేడు లోక్‌సభలో ఆర్థిక శాఖ పద్దుపై చర్చలో పాల్గొంటూ చెప్పారు.

రెండో ప్రణాళిక విషయంలో అనేక సందిగ్ధాంశాలు తలెత్తినవనీ, వాటి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయటం అవసరమనీ ఆయన అన్నారు. ప్రణాళిక పరిమాణాన్ని కత్తిరించేసందర్భంలో సామాజిక భద్రతాకార్యాలు, అభివృద్ధి పథకాలు బలిఅయిపోయే ప్రమాదం వుందన్నారు.

అధికార పదవులలో మార్పులు జరిగినప్పుడల్లా, పాతవ్యక్తులు పోయి కొత్తవ్యక్తులు వచ్చినప్పుడల్లా ప్రభుత్వ విధానాలు మారుతున్నాయనీ, ఇది కడు శోచనీయమైన విషయమనీ శ్రీ అశోక మెహతా విచక్షణంగా.

తర్వాత శ్రీ సుమత్ ప్రసాద్ (కాంగ్రెసు-ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ, విశేష ద్రవ్యమారకం ఇబ్బందుల దృష్ట్యాను, ఆహారకొరత దృష్ట్యాను ప్రణాళికను కత్తిరించాలని సూచించారు.

పన్ను ఎగవేతదార్లు

పిమ్మట కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ప్రసంగిస్తూ, ఆదాయపుపన్నుబాకీ ఎందుచేత తగ్గిపోతున్నదని ప్రశ్నించారు. "ఆదాయపుపన్ను చెల్లించేవారిసంఖ్య కూడా తగ్గిపోతున్నది. పన్ను ఎగవేతదార్ల పేర్లను ప్రభుత్వం ప్రకటించాలి. పన్ను ఎగవేతను అరికట్టటానికి గట్టి చర్యలు తీసుకోవాలి" అని శ్రీ నాగిరెడ్డిగారు కోరారు.

ఆర్థికశాఖ పద్దుపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ రేపు సమాధానమిస్తారు.

కేరళ శాసనసభలో రాష్ట్రపతి చిత్రపటం

త్రివేంద్రం, ఏప్రిల్ 16

ఏప్రిల్ 25 వ తేదీ ఉదయం కేరళ శాసనసభా హాలులో ప్రధాని నెహ్రూ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

ఫ్రెంచి మంత్రివర్గం పతనం

ట్యునీషియా సమస్యపై

పారిస్, ఏప్రిల్ 15

ఫ్రాన్స్‌లో అయిదు మాసాలక్రితమే అధికారంలోకి వచ్చిన ఫెలిక్స్ గైలార్డు మంత్రివర్గం నేడు పతనమైపోయింది. ట్యునీషియాతో ఫ్రాన్స్‌కు వచ్చిన తగాదాను ప్రత్యక్ష సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని గైలార్డు చేసిన ప్రతిపాదనను శాసనసభ 255-321 ఓట్లతో ఓడించింది. ఆ వెంటనే ప్రధాని గైలార్డు ఫ్రాన్స్ అధ్యక్షునికి తన మంత్రివర్గం రాజీనామాను అందజేశారు.

ఓట్ల లెక్కింపు ఇంకా పూర్తికాకముందే ప్రధాని గైలార్డ్ లాబీలోకివచ్చి ఈ రాత్రే తన రాజీనామాను అధ్యక్షునికి అందజేస్తానని విలేఖరులతో చెప్పారు.

ఈయన ఈసమస్యను తనమంత్రివర్గంపట్ల విశ్వాస ప్రకటనగా ముందట పేర్కొనలేదు. కాని, ఓటింగు అనంతరం "ఇది ఫ్రెంచి పార్లమెంటు చరిత్రలోనే చాల శోచనీయమైన ఓటింగు" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడయిన ఆనీలోట్టీని చూచి వచ్చిన తరువాత గైలార్డ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, అధ్యక్షుడు తన రాజీనామాను స్వీకరించారని చెప్పారు.

"ప్రస్తుత పరిస్థితుల్లో ట్యునీషియాతో తగాదాను తీర్చుకోవడం ఫ్రాన్సుకి అవసరం" అని ఆయన అన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఫ్రాన్స్‌లో పతనమయిన మంత్రివర్గాల్లో ఇది 24 వది.

ఢిల్లీలో అబ్రహాంఖాన్ వర్ధంతి సభలు జరిగాయి.

ఆంధ్ర భూసంస్కరణల ముసాయిదా బిల్లు

ఏప్రియల్ 29 వ తేదీకి తయారు కాగలదని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల ముసాయిదాబిల్లు ఏప్రిల్ 29 వ తేదీకి తయారు కాగలదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

రాష్ట్ర మంత్రివర్గం ఏప్రిల్ 29 వ తేదీన సమావేశమవుతుంది. అప్పుడు భూసంస్కరణల ముసాయిదా బిల్లును చర్చించి ప్రణాళికా సంఘ పరిశీలనకు పంపించుతుందని ఆయన చెప్పారు.

భారత సేవక్ సమాజంవారు త్వరలోనే 75 బ్లాకులలో నిర్మాణ కార్యక్రమం ప్రారంభిస్తారు.

రష్యాపై దాడికి పలుమార్లు అణ్వస్త్రాలతో బయలుదేరిన అమెరికా విమానాలు

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి విస్మయం

మెల్‌బోర్న్, ఏప్రిల్ 16

హైడ్రోజన్ బాంబులు వేసుకొని, అమెరికన్ విమానాలు అనేకసార్లు సోవియట్ యూనియన్‌పై దాడికి బయలుదేరి, సరిహద్దులదాకా వెళ్లివచ్చాయని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి రిచర్డ్ కేసీ చెప్పారు.

ఈ ఘటనలు తనకు విస్మయాన్నీ, వేదనాన్నీ కల్గించుతున్నవని రిచర్డ్ కేసీ నేడు ఆస్ట్రేలియా పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు డాక్టరు హెర్బర్ట్ ఇవాట్ వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

మాక్మిలన్ హామీ

లండన్, ఏప్రిల్ 16

ముందుగా బ్రిటిష్ ప్రభుత్వపు అనుమతిని పొందనిదే, అమెరికావారి దూరపోచ్చరిక ఏర్పాట్లను పురస్కరించుకొని బ్రిటన్‌లోని అమెరికా విమానాలు హైడ్రోజన్ బాంబును ఉపయోగించడానికి ఉత్తరువులు ఇవ్వడం జరగదు అని బ్రిటిషు ప్రధాని మాక్మిలన్ నేడు కామన్సు సభలో హామీఇచ్చారు.

BANARAS MATRIC - '59

వయః పరిమితి లేదు. స్కూల్ సర్టిఫికెట్ అక్కరలేదు. చెక్కులు తప్పనివరికాదు. 4 వ ఫారంవరకు చదివి నిలిచిపోయినవారును. ఆ మేరకు స్టాండర్డు కలవారును ఒక బలమైన గ్యారంటీ క్రింద భారతదేశములో సుప్రసిద్ధమైన యీ సంస్థలో చేరి పోస్టల్ ట్యూషన్ పొంది బెనారస్ మెట్రిక్ పరీక్షకు పొదవచ్చును. ఆంధ్రా మెట్రిక్ (సెప్టెంబరు, మార్చి) పరీక్షకుకూడ చేరవచ్చును.

ప్రైవేటుగా అప్లయిచేసుకొనుటకు, నాగపూర్, బెనారస్ ఇంటర్, బి.ఎ., ఆనర్సు ఇంటర్, బి.ఎ., బి. కామ్. పరీక్షలకుపోలు లవలాగములన్నవి

పూర్తి వివరములకు సరియయిన పూర్తి అడ్రసుతో 50 నయాపైసలు స్టాంపు లేక M. O. ద్వారా పంపండి.

Murthy's Tutorial Institute

MYLAPORE — MADRAS—4

విళంబి నామ సంవత్సరం
చాంద్రమాన చైత్ర బహుళ
చతుర్దశి 6-23
రేవతి రా 9-8

విశాలాంధ్ర

శుక్రవారం 18-4-58
చైత్ర-28-1880

స్వాతంత్ర్య ఆఫ్రికా దేశాల మహాసభ

ఘనాదేశ రాజధాని ఆక్రానగరంలో ఆఫ్రికా ఖండ మందలి స్వతంత్ర రాజ్యాల ప్రథమమహాసభ జరుగుతోంది. వలసాధిపత్యం, సామ్రాజ్యవాదుల దోపిడి అంతమొంది, అన్ని దేశాల ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభ్యం కావాలనే ప్రపంచ అభ్యుదయకాములంతా ఆక్రామహాసభకు జేజేలు చెబుతారు. తెల్లవారి జాత్యహంకారం నశించి, అన్ని జాతుల ప్రజలు సోదరులవలే నివసించాలని కోరే ప్రజాస్వామ్యవాదులంతా స్వతంత్ర ఆఫ్రికా దేశాల తొలి మహాసభ జయప్రదం కావాలని కాంక్షించుతారు.

ఘనాదేశ ప్రధాన మంత్రి డాక్టర్ క్వామీ నుక్రూమ్ ఆక్రా మహాసభను ప్రారంభించుతూ గొప్ప ఉపన్యాసం యిచ్చారు. ఆఫ్రికా ఖండాన్ని ఈ రోజున కలత పెడుతున్న ముఖ్య సమస్యలు వలస విధానమూ, జాత్యహంకారమూ అని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలోనూ, 20వ శతాబ్ది మొదటి భాగంలోనూ ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, జర్మన్ సామ్రాజ్యవాదులు ఆఫ్రికా ఖండంలో వలస రాజ్యాలను ఏర్పరచుకోడానికిజరిపిన దుమ్ముల్లాటను గుర్తుచేశారు.

"వలసాధిపత్యం ఆఫ్రికా ఖండంలోనే యింకా మిగిలి వుంది. కాబట్టి వలసపాలన నుంచి విముక్తిచెందిన స్వతంత్ర ఆఫ్రికారాజ్యాలు ఇతర ఆఫ్రికా దేశాల విముక్తి వుద్యమాలకు తోడ్పడవలసిన బాధ్యతవుంది"ని డాక్టర్ నుక్రూమ్ ఎలుగెత్తి చాటారు.

సామ్రాజ్యవాదులు వలసాధిపత్యాన్ని కొనసాగించడానికి నేడు అనుసరించుతున్న ఎత్తుగడలను ఆయన నిశితంగా విమర్శించారు:

"సామ్రాజ్యవాదం కేవలం సైనిక చర్యలద్వారానే తన పబ్బం గడుపుకోవడం లేదు. ఆర్థికంగా జోక్యం కల్పించుకోవడంద్వారా, విధ్వంసక చర్యలను ప్రోత్సహించడం ద్వారా, ఇతరత్రా అనేక పద్ధతులద్వారా సామ్రాజ్యవాదం తన దోపిడిని కొనసాగించాలని చూస్తోంది. ఆఫ్రికా భూభాగంనుంచి అన్ని రకాల వలస విధానాన్ని సంపూర్ణంగా అంతమొందించడం మనకర్తవ్యం."అన్నారు.

అంతేకాదు. ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమాన్ని అణచడానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు అవలంబించుతున్న దారుణ హత్యాకాండనుకూడా డాక్టర్ నుక్రూమ్ తీవ్రంగా ఖండించారు. సహారాలో అణ్వాయుధ పాటవ పరీక్షలు జరపాలని ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసించారు. ఈ అఘాయిత్యాన్ని దేశాల విముక్తి వుద్యమాలకు తోడ్పడవలసిన బాధ్యతవుంది"ని డాక్టర్ నుక్రూమ్ ఎలుగెత్తి చాటారు.

సామ్రాజ్యవాదులు వలసాధిపత్యాన్ని కొనసాగించడానికి నేడు అనుసరించుతున్న ఎత్తుగడలను ఆయన నిశితంగా విమర్శించారు:

"సామ్రాజ్యవాదం కేవలం సైనిక చర్యలద్వారానే తన పబ్బం గడుపుకోవడం లేదు. ఆర్థికంగా జోక్యం కల్పించుకోవడంద్వారా, విధ్వంసక చర్యలను ప్రోత్సహించడం ద్వారా, ఇతరత్రా అనేక పద్ధతులద్వారా సామ్రాజ్యవాదం తన దోపిడిని కొనసాగించాలని చూస్తోంది. ఆఫ్రికా భూభాగంనుంచి అన్ని రకాల వలస విధానాన్ని సంపూర్ణంగా అంతమొందించడం మనకర్తవ్యం."అన్నారు.

అంతేకాదు. ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమాన్ని అణచడానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు అవలంబించుతున్న దారుణ హత్యాకాండనుకూడా డాక్టర్ నుక్రూమ్ తీవ్రంగా ఖండించారు. సహారాలో అణ్వాయుధ పాటవ పరీక్షలు జరపాలని ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసించారు. ఈ అఘాయిత్యాన్ని

రెండవ పంచవర్ష ప్రణాళికలో నూతనవస్త్రవిధానపుతికమకలు

చేనేతవారి కష్టాలు మరింత పెరిగేసూచన

మిల్లు బట్టలపై ఉత్పత్తి సుంకములను తగ్గించాలని గత ఆరు నెలలుగా బట్టల మిల్లు యజమానులు ఆందోళన సాగిస్తున్నారు. ఫలితంగా మన ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూగారు బడ్జెటు చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో (18-3-58) మిల్లుబట్టలపై రు 15కోట్లు మేరకు ఉత్పత్తి సుంకాలను తగ్గించుతూ ప్రకటన చేశారు. ఈ సందర్భంలో ఒక విషయం జ్ఞాపకముంచుకోవాలి. 1957 డిశంబరు 14 న అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి కూడా దాదాపు పది కోట్ల రూపాయల మేరకు (31-3-58 నాటికి) ఉత్పత్తి సుంకాలను తగ్గించియున్నారు. ఆ తగ్గింపు ప్రాతిపదికపైనే యీ క్రొత్త తగ్గింపు అనేది మనం గమనించాలి.

'నూతనవస్త్ర విధానం' గురించి మొదట పరిశీలిద్దాము. రెండవ ప్రణాళిక ఆఖరు (1960-61) నాటికి 40 కోట్ల జనాభా వుంటుందనే లెక్కన తలకు 18½ గజాల వంతున 740 కోట్ల గజాలు, విదేశాలకు ఎగుమతులకు 100 కోట్ల గజాలు కలిసి మొత్తం సాలుకు 840 కోట్ల గజములు కావలసియుంటుంది.

కాగితంపై చేనేతకు 100 కోట్ల గజాల అదనపు ఉత్పత్తి మంజూరు చేసినట్లు కనపడుతుందేగాని అది ఆచరణలోనికి రావడానికి ప్రభుత్వం చేసిన కృషి ఏమీలేదు. అసలు ఈ అదనపు కేటాయింపులన్నిటికీ కావలసిన నూలుకై క్రొత్తగా 21 లక్షల కిచుప్లు కావాలి. అవన్నీ యింకా అసలు పని ప్రారంభించడం యింకా పూర్తి కాలేదు. అదనపు కేటాయింపులు ఉత్పత్తి కావడం మొదలైయుంటే నూలు కొరత హెచ్చియుండవలసినది. అదీలేదు.

మిల్లులో ఆటోమాటిక్ మగ్గాలు ప్రవేశపెట్టడాన్ని కార్మికులు ఎదిరించారు. కారణం ప్రతి 12 మరలోనూ 11 మరు నిరుద్యోగులు గావలసి వస్తుంది. (2రీ ఆటోమేటిక్ మగ్గాలను ఒక్క కార్మికుడే నడపగలడు.)

అలాగే చేనేత రంగంలో చేమగ్గాల సాధనే పవరుమగ్గాలు ప్రవేశపెట్టడాన్ని చేనేతవారుకూడా ఏకగ్రీవంగా ప్రతిఘటించారు ఈ వ్యాఖ్యానమందు ప్రభుత్వం తన పట్టువలను విడవగింది.

మిల్లుయజమానుల వత్తిడి

మరి ఈ పరిస్థితుల్లో మిల్లుగుడ్డలు గుట్టలు గుట్టలుగా పేర్కొనిపోయినవనీ, వాటి విడుదలకు ఉత్పత్తి సుంకాలను తగ్గించి ప్రభుత్వం సహాయపడాలని మిల్లుయజమానులు అదే పనిగా ప్రభుత్వంపై వత్తిడి సాగించారు. ఫలితం పొందారు.

ఏదేశాలకు మిల్లుగుడ్డ తగినంత ఎగుమతి కాలేదు. బ్రిటను, జపానులతో మన వస్త్ర వ్యాపారం పోటీకి నిలబడవలసి వచ్చినది. అందుకని చవకగా బట్టల తయారీకిగాను ఆటోమేటిక్ మగ్గాలను అమర్చి పరదేశాలతో పోటీకి తయారుకావాలన్నారు. స్వదేశంలో వీలయినంత హెచ్చు ఉత్పత్తి కోటాను సంపాదించివేశారు. లాభాలుమాత్రం రాగిరమ్మిడీ తగ్గించుకోడానికి సంసిద్ధపడలేదు. విదేశాలలో అనుకొన్న మేరకు 100 కోట్ల ఎగుమతి 51 సం. తర్వాత జరగలేదు. ఆ తగ్గింపు సరకున పాలకు 30 కోట్ల గజాలు మించి లేదు. యిది స్వల్పం. స్వదేశంలో చేనేత ఉత్పత్తి పెంపుదలకు ప్రభుత్వ సహాయం 'నామమాత్రం' మాత్రమే గనక స్వదేశంలో వారి గుడ్డకు చక్కని వ్యాపార అవకాశం వుండనే వుంది. అయితే లాభాల తగ్గింపునకు ఒప్పుకుంటారా? యింతేగాక ఈ అవకాశాన్ని వినియోగించుకొని మొత్తం ప్రభుత్వ పన్నుల విధానంపైనా, ప్రభుత్వ రంగంపైనా విరుచుకుపడటానికి చక్కనిఅవకాశం తీసుకున్నారు. 'లాకౌట్లు, బహుచక్కగా ప్రదర్శించారు. దీనిమూలంగా ప్రభుత్వ పన్నుల విధానమే తమ నిరుద్యోగానికి కారణమని కార్మికులు భ్రమించేలాచేశారు. ఈ విషయాన్ని శ్రీ డాంగే యీ విధంగా చెప్పారు.

ప్రయివేటురంగంలోని యజమానులు ఇటీవల ఫ్యాక్టరీలను మూసివేయసాగారు. దానికి కారణం తమ అవినీతి, మోసం కప్పిపుచ్చుకోడానికైనా కావాలి. లేదా పన్నుల విషయంలో ప్రభుత్వం తమకు కొన్ని సౌకర్యాలు కల్గించేటట్లు, తమకార్మికులకు అధ్యాన్న పరిస్థితులను కల్పించి వారి జీతాలలో కోతలు విధించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికైనా కావాలి" (విశాలాంధ్ర 21-3-58)

బొంబాయిలో భారత వాణిజ్య, పారిశ్రామిక మండలి సమావేశంలో తాతాగారు పన్నుల విధానాన్ని నిరసించారు. అది "దేశ పారిశ్రామికాభివృద్ధికి అన్నారు. ప్రభుత్వరంగంలో పరిశ్రమలకంటే ప్రయివేటురంగం పరిశ్రమలే లాభసాటిగా వుండి, ఉత్పత్తిని పెంచాయట! ఈ విధంగా ప్రభుత్వ రంగంపై తమ అక్కసు వెళ్ళబుచ్చారు. దీని కంతామూలం సోమలిజాన్ని వ్యతిరేకించడం తప్ప మరేకారణముంది! శ్రీ యస్. వి. గాడ్గిల్ (స్టేటు బ్యాంకు ఉపాధ్యక్షులు) గారు అన్నట్లు ప్రభుత్వ సౌమ్యత, సహనంతో బలిసిన ప్రయివేటు రంగం యిప్పుడు ప్రభుత్వ రంగాన్నే ఎదుర్కొంటున్న దన్నమాట!

ప్రభుత్వం యిలాంటి పెట్టుబడిదారుల మాటలకు లొంగిపోయి పన్నుల తగ్గింపు సౌకర్యాలు కల్పించింది. చదరపు గజానికి 0-0-6 మొదలు 0-1-0 వరకూ ఉత్పత్తి సుంకాన్ని తగ్గించుట ద్వారా ఆ బట్ట ధరతగ్గింప జేయడంద్వారా విడుదలకు సహాయపడుటకంటే వారు సంపాదించే కోటానుకోట్ల లాభాలలో ఆమాత్రం తగ్గించుకొని వారి బట్టను వారేల విడుదల చేసుకోరాదు?

చేనేతకు ప్రోద్బలం సున్న

ఈ విధంగా తగ్గించడాన్ని వారంతగానో హర్షించారు. ఇంకా తగ్గింపు చాలదన్న వారు కూడా వున్నారు. తగ్గింపు ఫలితంగా స్వదేశంలో యిప్పటికీ సరిమత మవుతున్న చేనేత పరిశ్రమ మరింత అణగిపోగలదు. చేనేతగుడ్డ విడుదల మరింత తగ్గిపోతుంది. ఈ స్థితిలో రెండవ ప్రణాళికలో చేనేతకు అదనంగా కేటాయించిన ఉత్పత్తి 100 కోట్లగజాలు ఉత్పత్తిసంభవమా? ఈ అదనపుకోటాను మిల్లులు 'హైజాక్' చేసుకుంటే అడిగే నాథుడెవ్వరు? అప్పుడప్పుడు మంత్రులు 'చేనేత తన అదనపుబట్ట ఉత్పత్తికి నూలు వాడకుంటే దానిని యితర ఉత్పత్తిశాఖలకు యివ్వడం జరుగుతుంద'ని ధ్వనిస్తూనే వుంటారు. మిల్లులకు దోహదం (శాసనంగో రిపోర్టు 12 వ పేరా.) అంటే తక్కువ కూలికి ఎక్కువశ్రమ పొందటంద్వారా మిల్లు యజమానుల లాభాలకు ప్రభుత్వం ప్రజల సొమ్మును 'సహాయం' చేస్తుందట!

చేనేతవారికి ఆర్థికసహాయం చేయడానికి ప్రత్యేకంగా ఒక 'ఫైనాన్స్ కార్పొరేషన్'ను ఏర్పరచడాన్ని గూర్చి మన రాష్ట్రప్రభుత్వంవ్రాసిన దానికి రిజర్వుబ్యాంకువారు 'వాంఛనీయం' కాదంటూ వ్రాశారు. సెంట్రల్ బ్యాంకులచుట్టూ అప్పుల కొరకు ప్రదక్షిణాలు చేసి నానా చేనేత సొసైటీలకు అప్పులివ్వడాన్ని సెంట్రల్ బ్యాంకులు నిరసించుకొనడం చేనేత సొసైటీలకు మంచి స్వానుభవంవుంది. కాని 'ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్' ద్వారా కోట్ల ద్రవ్యం మిల్లులవారికి సహాయం చేయడానికి, మిల్లు కార్మికులను 'రేషనలైజు' చేయడానికి వుపయోగపడే 'అధునికయాంత్రీకరణ'కు గానువిదేశ సంస్థలనుండివచ్చేఅప్పులకు హామీ నివ్వడానికైతే రిజర్వు బ్యాంకుకు వీలవుతుంది!

కార్వే కమిటీ సూచనలు అమలు చేయాలి

1955 లో ప్లానింగు కమిషన్ ఏర్పరచిన "గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమల సంఘం (కార్వే కమిటీ)" కూడా 1950 లో చేనేతకిచ్చిన రిజర్వేషనుల కంటే అదనపు రిజర్వేషనులు అవసరంలేదని చెప్పినదిలోపమేఅయినా "ఏపరిశ్రమ లోపైతే కుటీర, మిల్లు విభాగములు రెండూ వున్నవో, ఆ పరిశ్రమలో దేశం యొక్క అవసరాలను దృష్టిలోనుంచుకొని ఒకవైపున కుటీర విభాగం యొక్క మొత్తం ఉత్పత్తిశక్తినీ, మరొకవైపున మిల్లు విభాగంయొక్క విస్తృతినిగానీ, ఆభాగంలోని ఉత్పత్తి విస్తృతినిగానీ క్రమబద్ధం చేయాలి" జనాభా హెచ్చుగావుండి, వెనుకబడిన ఆర్థికవ్యవస్థగల దేశంలో విని మయవస్తువుల ఉత్పత్తి విషయంలో అనుసరించవలసిన ఈ సూత్రమును కార్వే కమిటీ చెప్పింది. ప్రణాళిక అంతర్యమును ప్రతిబింబించే ఈ సూచనను ప్రభుత్వం బుట్టదాఖలు చేసి, చేనేతను నిర్వీర్యంచేసే పేరా

శ్రీ బంకా చినరామప్ప

లనే కానుంగో కమిటీ రిపోర్టును అనుసరిస్తోన్నది.

1956-58 సంవత్సరాలలో చేనేత రంగంలో 35,000 పవర్ మగ్గాలను ప్రవేశపెట్టాలనే నూతనవస్త్ర విధానాన్ని మొత్తం చేనేతవారంతా ఏకకంఠంగా వ్యతిరేకించారు. ఫలితంగా ఆప్రయత్నం అప్పటికి విరమించబడింది. (ఇది పూర్తిగా విరమించబడిందో లేదో స్పష్టంగా తెలియదు).

ఎవరి రాజకీయాభిప్రాయాలు ఏవైనప్పటికీ సమాన సమస్యలు, సమాన వాంఛలు కలిగినవారు ఆయా సందర్భములలో ఐక్యంగా కృషి చేయడంవల్ల మంచిఫలితంపొందే అవకాశముంది. ఎవరి వ్యక్తిత్వం వారు కలిగియుంటూనే కార్మిక సమస్యల పట్ల సమిష్టి ఆందోళన సాగించడానికి ఈమధ్య ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హిందు మజ్దూర్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ లు నిర్ణయించుకున్నాయి. ఈ చక్కని ఆదర్శాన్ని చేనేతవారు అనుసరించాలి. ఆంధ్రలోని చేనేత సంస్థలు ప్రభుత్వ నిరాదరణపట్ల, చేనేతఅంటే చూపుతున్న చిన్నచూపు పట్ల తగిన ఆందోళనను చేయడానికి ఈవిధంగా ఐక్యంగా కృషిచేసినప్పుడు దానికి తగ్గ సత్ఫలితాన్ని పొందగలుగుతారు. రాష్ట్రచేనేత సంఘం యిట్టి కృషిని ఎప్పుడూ హర్షిస్తుంది.

రెండవ ప్రణాళిక (1956-61) లో నూతన వస్త్ర విధానం

నెం	ఉత్పత్తి శాఖలు	ప్రస్తుత ఉత్పత్తి (సాలుకు)	కేటాయింపులు (సాలుకు)	మొత్తం ఉత్పత్తి (సాలుకు)
1.	మిల్లులు :			
	1.) అదనంగా 14600 ఆటోమేటిక్ మగ్గాలను అమర్చి ఈఉత్పత్తి చేస్తారు.	509 కో. 40 ల.	35 కో. గజములు	544 కో. 40 ల. గజములు
	2.) ఈ ఉత్పత్తి కేవలం ఎగుమతికే.			
2.	పవర్ మగ్గాలు :			
	చేనేత మగ్గాలు తగ్గించి క్రొత్తగా 35000 పవర్ మగ్గాలు ప్రవేశపెట్టి ఈ ఉత్పత్తి చేస్తాలు.	27 కో. 30 ల.	20 కో. గజములు	47 కో. 30 ల. గజములు
3.	చేనేత మగ్గాలు :			
	1. మిల్లునూలుతో	70 కో. గ.	148 కో. గజములు	100 కో. గజములు	248 కో. గజములు
	2. అంబర్ నూలుతో	30 కో. గజములు			
		684.70 గ.	155 కో. గ.	839.70 గ.

తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెలను అంగీకరించాలి

ప్రభుత్వానికి ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తి

కడప, ఏప్రిల్ 16

తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెలను ప్రభుత్వం వెంటనే అంగీకరించాలని ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు గారు నేడు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తిలో వారిలా తెలియజేశారు:

తెలంగాణా ఉపాధ్యాయులు కొన్ని నెలలుగా తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వానికి తెలియపరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వద్దకు రాయబారంకూడా వెళ్ళారు. కేంద్రప్రభుత్వం ఆదేశాలనుకూడా రాష్ట్ర ప్రభుత్వం పాటించలేదనే ఆవేదన తెలంగాణా ఉపాధ్యాయుల్లో కల్గటం సహజం. చాలినంతే వ్యవధినిచ్చినపుడు ప్రభుత్వం కదలకపోవడం, చట్టబద్ధపద్ధతులద్వారా శాంతియుతంగానైనాసరే ఆందోళనను తీవ్రతరంచేసినపుడు లెదరింపులకు దిగడం మన ప్రభుత్వానికి ఒక అలవాటుగా పరిణమించింది. తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెల సందర్భంలో విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు చెప్పిన మాటలు సమస్యా పరిష్కారానికి ఏమాత్రం ఉపయోగపడవు.

కేంద్ర ప్రభుత్వం యిచ్చిన హామీల మేరకైనా అర్హులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ప్రతినెలా 1 వ తేదీకి జీతాలు, ట్రయినింగు పొందుచున్న ఉపాధ్యాయులందరికీ కిరవుభత్యం బకాయిల చెల్లింపు, తెలంగాణా ఉపాధ్యాయుల కిచ్చిన హామీలను అమలుపరచుట - ఈ కనీసకోర్కెలకై తెలంగాణా ఉపాధ్యాయులు ఏప్రిల్ 10 నుండి 17 వరకు నిరసనవారాన్ని జరుపవలసి వచ్చినది. 17 వ తేదీనుండి నిరాహార దీక్షను సాగించుటకు కూడ తెలంగాణా ఉపాధ్యాయులు కార్యక్రమం తీసుకున్నారు. ప్రభుత్వదృష్టిని ఈ విధంగానైనా తమ సమస్యలవైపు మళ్ళించుకోడానికి తెలంగాణా ఉపాధ్యాయుల కింతకంటే గత్యంతరం లేకపోయింది. ఆంధ్రప్రదేశ్ లోని వేలాది ఉపాధ్యాయులు తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెలకు నైతికబలం చేకూరుస్తారు. నిరాహారదీక్షకు దిగవలసినఅవసరం లేకుండానే ప్రభుత్వం తెలంగాణా ఉపాధ్యాయసంఘ నాయకులతో చర్చించి సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య సుహృద్భావాన్ని పెంపొందించవలసిన ఈ దశలో తెలంగాణా ఉపాధ్యాయులను పోరాటానికి నెట్టడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆటంకమని మనవి చేస్తున్నాను.

ఆంధ్రలోని వివిధ పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాలు తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెలను మన్నించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపి సహకరించాలని అభ్యర్థిస్తున్నాను.

ఆలేరులో ఉపాధ్యాయుల నిరసన సభ

ఆలేరు, ఏప్రిల్ 15

ఈనెల 15 వ తేదీ సాయంత్రం భువనగిరితాలూకా ఆలేరు ప్రాంతీయ ఉపాధ్యాయులు కేంద్ర కార్యాచరణ సమితి ఆదేశానుసారం జైన మందిరం సత్రవువద్ద నిరసన సభ జరిపారు. సభకుముందు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి, తమ కోర్కెలను వివరించే అట్టలను పట్టుకొని ఊరేగింపు జరిపారు.

సభకు శ్రీ నాగేంద్రరావుగారు అధ్యక్షత వహించారు. తాలూకా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ రాజుగారు ఉపాధ్యాయుల కోర్కెలను సమస్యలను వివరించారు. ఆ తరువాత తమ న్యాయ సమ్మతమైన కోర్కెలను ప్రభుత్వదృష్టికి తెచ్చినా వినిపించుకోనందున గత్యంతరం లేక శాంతియుతంగా నిరసనవారోత్సవము జరుపవలసివచ్చిందని అన్నారు. ఉపాధ్యాయులు ఆమరణ నిరాహారదీక్షకుపూనుకోవాల్సిన స్థితికల్పించక తమకోర్కెలను మన్నించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. హెడ్మాష్టరు శ్రీ రాధాకిషన్‌రావు, (కొలనుపోట హెడ్మాష్టరు), శ్రీ వారపరెడ్డి, శ్రీ శేషగిరిరావు, శ్రీ భీమిరెడ్డి, శ్రీ లక్ష్మారెడ్డి మొదలైనవారు ప్రసంగించారు. ఉపాధ్యాయుల కోర్కెలను ప్రభుత్వం మన్నించేటట్లు చేయడానికి ప్రయత్నిస్తామని ప్రకటించారు.

రామన్నపేట తాలూకా ఉపాధ్యాయుల నిరసన

రామన్నపేట, ఏప్రిల్ 15

రామన్నపేట తాలూకా ఉపాధ్యాయుల సంఘాధ్వర్యాన రామన్నపేటలో పలువురు ఉపాధ్యాయులు శాంతియుతంగా 13 వ తేదీన నిరసన ప్రదర్శన జరిపారు. వెమ్మిసేడు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులగు శ్రీ నర్సింహారెడ్డిగారు ఈ ప్రత్యక్ష చర్యలకు కారణాలను తెలిపారు. రామన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ అనంతరెడ్డి, శ్రీ శేషభూషణరావుగార్లు కూడా మాట్లాడారు. ఉపాధ్యాయుల కోర్కెలను ప్రజలందరూ బలపరచాలని కోరారు.

"ఒకే పరిశ్రమలో ఒకే యూనియన్", శ్రీ వి. వి. గిరి సలహా

లక్నో, ఏప్రిల్ 16

రైల్వే కార్మికులందరూ ఒకే పరిశ్రమలో ఒకే యూనియన్‌క్రింద సమాయత్తం కావాలని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా లక్ష్యాల సాధనకు రైల్వేకార్మికులు కృషిచేయాలని నేడిక్కడ రైల్వే వారోత్సవాల సందర్భంలో మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి అన్నారు.

ద్విభాషా రాష్ట్ర సమస్యపై తీర్పు

వచ్చే జనరల్ ఎన్నికల్లో ప్రజలు యివ్వవచ్చునని శ్రీ గాడ్గిల్ ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 16

బొంబాయి ద్విభాషారాష్ట్ర సమస్యపై బొంబాయిరాష్ట్ర ప్రజలు తీర్పువెప్పే అవకాశం మరో మూడేండ్లలో జరుగబోయే జనరల్ ఎన్నికల్లో రాబోతున్నదని మహారాష్ట్ర కాంగ్రెసు నాయకుడు శ్రీ యస్. వి. గాడ్గిల్ అన్నారు.

నిన్న లోక్ సభలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, ఇటీవల బొంబాయి రాష్ట్రంలో జరిగిన ఉపఎన్నికల ఫలితాల దృష్ట్యా ద్విభాషా రాష్ట్రాన్ని రద్దుచేసి, దానిస్థానంలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను నెలకొల్పాలని కోరారు. దానికి శ్రీ పంత్ సమాధానం చెపుతూ, ప్రస్తుత శాసనసభ నేటి రాష్ట్రాన్ని రద్దుచేయడానికి నిర్ణయిస్తే దానిని కాదనేవారెవరూ లేరని అన్నారు.

దీనిపై శ్రీ గాడ్గిల్ వ్యాఖ్యానించుతూ ఇలా అన్నారు:

వచ్చే జనరల్ ఎన్నికలు ఇంకా మూడు సంవత్సరాలలోనే రాబోతున్నాయి. అప్పుడు ఈ సమస్యపై తమ అభిప్రాయాలను స్పష్టం చేయడానికి మన రాష్ట్ర ప్రజలకు అవకాశంవుంది. పండిత పంత్ చెప్పినట్లు బొంబాయి శాసనసభ ప్రస్తుత రాష్ట్రాన్ని రద్దుచేయాలని కోరిన పక్షంలోదానిని కాదనేవారెవరూలేరు.

ప్రధాని నెహ్రూ చెప్పినట్లు రాజకీయాల్లో ఏ ఒక్కటీ అంతిమ నిర్ణయం కాజాలదు. ప్రతి ఒక్క ప్రజాస్వామ్యవాది దేశాన్ని, సమాజాన్ని ఎదుర్కొనే ప్రతిఒక్క సమస్యను నిజమైన ప్రజాస్వామ్య దృక్పథంతో పరిశీలించి, ప్రజాతంత్ర పద్ధతుల్లో పరిష్కరించుకోవడానికి సిద్ధపడాలి.

పార్లమెంటు తప్పుచేయదని ఎవ్వరూ అనడంలేదు. అయితే ఒకసారి అది చేసిన నిర్ణయాన్ని ప్రజాతంత్ర రాజ్యాంగ పద్ధతుల్లో సవరించేంతవరకు దానిని అంగీకరించుతూవుండాలి. ఇది వొక్కటే సరియైన పద్ధతి.

ఈ లోపున వాతావరణాన్ని కల్లోలపరిచే కార్యకలాపాలను కట్టిపెట్టడం ప్రతి ఒక్కరి విధి అని నేను భావించుతున్నాను. ప్రజాస్వామ్యంలో జనరల్ ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని మార్చేందుకు రాజ్యాంగం అవకాశం యిస్తున్నది. అందువలన ప్రత్యక్ష చర్యలు కాని, ప్రజా సత్యాగ్రహంకాని నైతికంగా న్యాయసమ్మతంకాదు.

దర్భాంగజిల్లాలో ఒకగ్రామంలో నిప్పంటుకొని 200 యిళ్ళు కాలిపోయాయి.

పింప్రీలో మందుల ఫ్యాక్టరీ

అమెరికాసాయంతో

పూనా, ఏప్రిల్ 16

ట్రైక్లోరోమైసిన్, డైహైడ్రో-ట్రైక్లోరోమైసిన్ మందుల్ని ఉత్పత్తి చేసేనిమిత్తం కింప్రీలోని హిందుస్తాన్ పెన్సిలిన్ ఫ్యాక్టరీకి, అమెరికా మెర్క్ అండ్ కంపెనీవారికి మధ్య నేడిక్కడ ఒడంబడిక కుదిరింది.

ఈకొత్తఫ్యాక్టరీ నిర్మాణానికిగాను కోటన్నర రూపాయలు ఖర్చుకాగలదని అంచనా. దీని నిర్మాణం కొద్దికాలంలోనే ప్రారంభం కాగలదని భావించబడుతోంది.

ట్రైక్లోరోమైసిన్, డైహైడ్రో-ట్రైక్లోరోమైసిన్‌లు క్షయవ్యాధి నివారణకు తోడ్పడతాయి. అలాగే వీటిని పెన్సిలిన్‌తో కలిపి వాడితే దాదాపు 80 శాతం అంటువ్యాధులుకూడా నివారించబడుతాయి.

కేరళలో లైబ్రరీ చట్టం

త్రివేంద్రం, ఏప్రిల్ 16

రాష్ట్రప్రభుత్వాధ్వర్యంలోవున్న గ్రంథాలయాలన్నింటికీ కలిపి గ్రంథాలయచట్టాన్నొకదాన్ని కేరళ ప్రభుత్వం ప్రతిపాదించినట్లు నేడు అధికారవార్త వెలువడింది. రాష్ట్రంలోని గ్రంథాలయం ఉద్యమాన్ని మరింత శాస్త్రీయ ప్రాతిపదికమీద అభివృద్ధిచేసేందుకే ఈచర్య ఉద్దేశించబడింది.

దేశంలో భావైక్యత

విశ్వవిద్యాలయాల బాధ్యతపై ప్రొఫెసర్ కబీర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశ ప్రజల్లో జాతీయైక్యతను, భావైక్యతను సాధించడానికి భారతీయ విశ్వవిద్యాలయాలు సహాయపడాలని శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ విజ్ఞప్తి చేశారు.

జాతీయైక్యతకు, భావైక్యతకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించేందుకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఏర్పాటుచేసిన విద్వత్‌గోష్ఠికి ప్రొఫెసర్ కబీర్ ప్రారంభోపన్యాసం జరిపారు.

గోష్ఠికి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులు శ్రీ చింతామణి దేశముఖ్ అధ్యక్షత వహించారు.

గోష్ఠికి వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, పండిత హృదయనాథ్ కుంజ్రూ, వివిధ యూనివర్సిటీల, ఇతర విద్యా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రొఫెసర్ కబీర్ తన ప్రసంగంలో యిలా అన్నారు:

దేశంలో భావసమైక్యతనుసాధించడానికి యూనివర్సిటీలు సహాయపడాలి. దేశంలో నేడు ఒక జాతీయ విద్యావిధానం లేనందున ప్రాంతీయ భాషా కులమత దురభిమానాలు పెచ్చరిల్లుతున్నాయి.

ఇతరదేశాల్లో జాతీయ జీవనంలో వివిధశక్తులనుండి ప్రభవించే వాస్తవాన్ని సంఘటితపరచడానికి యూనివర్సిటీలు సహాయపడతాయి. అదే పద్ధతిలో భారతదేశంలో కూడా ఉద్భవించే భారతీయ ఐక్యం పరిణామం చెందేందుకు యూనివర్సిటీలు సృజనాత్మక పాత్రను నిర్వహించాలి. అలాగే భాష, ప్రాంతి, కుల మతాలతో నిమిత్తంలేని సంస్థలు పెంపొందడానికి యూనివర్సిటీలు సహాయపడాలి. ఉదాహరణకు అంతర్విశ్వ విద్యాలయ యువజన ఉత్సవాల వలన దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ జాతావరణాల్లోవున్న యువకులను సన్నిహితం చేయడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. అలాగే ఇతర రంగాల్లోకూడా అలాంటి సంస్థలను నిర్మించితే మన లక్ష్యం సిద్ధించగలదు. కుల, మత, ప్రాంతీయ, భాషా తత్వాలు నిర్మూలన కావలవు.

ఇదేవిధంగా జాతీయ ఐక్యతకు కూడా యూనివర్సిటీలు తోడ్పడవచ్చు

మృతవీరుల స్మారకోత్సవాలు

ఏప్రిల్ 29, 30, మే 1 తేదీలు ఇసుకపల్లిలో

రేపల్లె, ఏప్రిల్ 15

రేపల్లె తాలూకా ఇసుకపల్లిలో తాలూకా మృతవీరుల స్మారకోత్సవాలు ఏప్రిల్ 29, 30, మే 1 తేదీలలో జరుగుతాయి.

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ మేకా రామకోటేశ్వరరావుగారు అధ్యక్షులుగ, శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి గారు కార్యదర్శిగ, శ్రీ మేకా రామమోహనరావుగారు కోశాధికారిగ మరో 22 మందితో నిన్నటిరోజున ఆహ్వానసంఘాన్ని ఎన్నుకున్నారు.

ఏప్రిల్ 29, 30, మే 1 వ తేదీలలో నెడుగుమోటీలు ఏప్రిల్ 30 వ తేదీ ఎడ్లస్వారి పందెములు జరపాలని తీర్మానించారు.

జాగర్లమూడి కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం

పరుచూరు, ఏప్రిల్ 15

బాపట్ల తాలూకా జాగర్లమూడిలో కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం ఈనెల 10 వ తేదీన శ్రీ తొండెపు బుచ్చయ్యగారి అధ్యక్షతను జరిగింది.

సమావేశానికి హాజరయిన తాలూకా సెక్రటేరియట్ సభ్యులు శ్రీ మానం రామారావుగారు ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను పార్టీ సభ్యుల నేటి కర్తవ్యాలను గురించి వివరించారు.

వివిధ విషయాలను చర్చించిన అనంతరం శ్రీ తొండెపు బుచ్చయ్యగారు కార్యదర్శిగా, మరి ఏడుగురిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం అనుసరించే పన్నులవిధానం ద్వితీయప్రణాళికా నిర్వహణకు తోడ్పడేదిగా లేదని భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు అంటున్నారు.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 17

[మధ్యాహ్నం గంట 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి : తోలా	రు. 114	0 0
మాస	113	8 0
నవరసు	74	0 0
కుండి : 100 తులములు	202	0 0
1 తులము	2	1 0

ధాన్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 26	0 0
కంకసన్నాలు	23	12 0
12 నెంబరు	23	8 0
అక్కుర్లు	22	12 0
తమలు	22	12 0
కొణామణి	22	8 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 60	0 0
కంకసన్నాలు	55	0 0
12 నెంబరు	54	0 0
అక్కుర్లు	52	8 0
తమలు	52	0 0
కొణామణి	52	0 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	రు. 47	8 0
కందులు	37	0 0
నల్లపెసలు(మాగాణి)	51	0 0
పచ్చపెసలు 230 పౌ॥	51	0 0
పచ్చపెసలు (మెట్టది)	లేవు	
పెసరలు (దేశవాళీ)	35	6 0
,, (పంజాబు)	32	8 0
ధనియాలు (26 కుంచాలు)	24	0 0
ఉలవలు	36	0 0
ఆముదాలు	42	4 0
పంచదార (ఉయ్యూరు)	107	8 0
కొబ్బరినూనె డబ్బా	38	12 0
వెల్లుల్లి మణుగు	7	0 0
లెల్లం ,, 3 0 0	4	8 0
మిర్చి ,, 13 0 0	18	0 0
నీరుల్లి ,, 0 15 0	1	3 0
చింతపండు ,, 3 6 0	4	12 0
నువ్వులనూనె ,,	33	0 0
తేరుళనగ పప్పు 177 పౌ॥	60	4 0
,, కోడాడు	60	12 0
నూనె మణుగు	15	2 0
,, కేక్ 160 పౌండులు	15	13 0
కొబ్బరికాయలు 1000	169	0 0
నంచులు 100	104	0 0
ఫార్వర్డు ఏప్రిల్ వాయిదా	94	8 0
ఆస్ట్రేలియా గోధుమలు	37	8 0
జవ్వ	0	7 0
కందిపప్పు 42 8 0	53	0 4
శనగపప్పు	35	0 0
మైదా పెద్దకట్ట	46	8 0
చిన్నకట్ట	37	0 0

కేరళలో కాంగ్రెస్, సోషలిస్టు పక్షాల ప్రతీప విధానాలు

కేరళ దినోత్సవ సభలో విమర్శ

ఒంగోలు, ఏప్రిల్ 15

కేరళ కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపక్షాలు తమ ధ్యేయం సోషలిజం అని చెబుతూ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకొని వస్తున్న ప్రజోపయోగకరమైన బిల్లులను అడుగడుగునా వ్యతిరేకిస్తున్నారని శాసనసభ్యులు డాక్టర్ బి. వి. ఎల్. నారాయణగారు ఒంగోలు గంటాపాలెంలో జరిగిన కేరళ దినోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఒంగోలు గంటాపాలెంలో నిన్నటి రోజు డాక్టరు బి. వి. ఎల్. నారాయణ గారి అధ్యక్షతను కేరళ దినోత్సవం జరిగింది.

శ్రీ కె. వి. నరసింహారావు (బి. ఏ. ఎల్. ఎల్. బి.)గారు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకొని వచ్చిన విద్యాబిల్లు, వ్యవసాయ సంస్కరణల బిల్లు మొదలైనవాటిని గురించి వివరించారు.

శ్రీ కె. ఎల్. నరసింహంగారు యువకుల కర్తవ్యాలను గురించి మాట్లాడారు.

సభాధ్యక్షులు ఉపన్యసిస్తూ, కేరళలో కాంగ్రెస్‌వారు, ప్రజాసోషలిస్టులు తమ ధ్యేయం సోషలిజం అని చెబుతూ, కమ్యూనిస్టు ప్రభుత్వం చేస్తున్న ప్రజోపయోగకరమైన బిల్లులకు అడుగడుగునా అడ్డు తగులుతున్నారని విమర్శించారు.

అనంతరం గంటాపాలెం యువజనులు "వీరకుంకుమ" నాటికను ప్రదర్శించారు.

దేవీకుళం ఉపఎన్నిక

రాజగ్రామంనుండి కమ్యూనిస్టుపార్టీకి విరాళం

కాజ, ఏప్రిల్ 15

కేరళలో దేవికుళం ఉపఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ దివితాలూకా కాజ గ్రామంనుండి రు 18-6-0 లు వసూలు చేసి పంపించారు. మధ్యతరగతి రైతులు, చేతివృత్తుల వారివద్ద ఈ విరాళం సేకరించబడింది.

చేనేత కిచ్చిన అదనపు రిబేట్

రాష్ట్ర చేనేత సంఘాధ్యక్షుని సూచన

పెడన, ఏప్రిల్ 15

ఆంధ్ర రాష్ట్ర చేనేత సంఘాధ్యక్షుడు శ్రీ మెట్ల వీరయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

చేనేతవస్త్రాలు నిలవవుండిపోయినందున, యిప్పుడు యిస్తున్న రూపాయికి ఆరునయాపైసలు గాక రూపాయికి మరొక ఆరునయాపైసలు రిబేటు రెండునెలలు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం వుత్తర్వులు జారీచేసింది.

కేంద్రప్రభుత్వంచర్య కొంతవరకు సంతోషదాయకమైనదేగాని సంతృప్తికరమైనదిమాత్రంకాదు. చేనేతబట్టలు వినియోగదారుకు చౌకధరలకు బట్టి లభ్యంకావడం, మరొకప్రక్క చేనేతకు మిల్లుకు గిట్టుబాటులోవుండే వ్యత్యాసాన్ని తగ్గించి, చేనేతపారిశ్రామికుడు మార్కెట్టులో నిలబడే శక్తిని కల్గించడం రిబేటు యొక్క ప్రధానోద్దేశ్యం.

మిల్లుబట్టలు ప్రభుత్వ సహాయము పొందేటప్పుడు చిన్న పెద్ద మిల్లు అనిగాని ముతక సన్నం అనేది లేకుండా సహాయంపొందుతున్నాయి. చేనేతకు సహాయం అనేసరికి కేవలం చేనేత ఉత్పత్తిలో నూటికి పది వంతులు మాత్రం ఉత్పత్తి జరుగుతున్న సహకార రంగానికి మాత్రమే సహాయం జరుగుతోంది. మొత్తం చేనేత పరిశ్రమకు సహాయం జరుగుతున్నట్లు ప్రచారం మాత్రం జరుగుతోంది.

ఈ స్థితిలో వినియోగదారుకు చౌకధరలకు చేనేతబట్ట అందుతోందనిగాని, మిల్లుబట్టకు చేనేత బట్టకు గిట్టింపు వ్యత్యాసాన్ని తగ్గించి, చేనేత పారిశ్రామికులు మార్కెట్టులో నిలబడేశక్తి కల్గించుతోందనిగాని చెప్పలేము.

ఈ సమస్య కొంతవరకు పరిష్కరించబడాలంటే మొత్తం చేనేత వస్త్రాలు హోల్‌సేల్ దశలో స్టేటు ట్రేడింగ్ ద్వారా అమ్మగలిగితే, లేక మూలదశలో రిబేటుగాని యివ్వాలి.

జమాబందీకి రెండు నెలలు వ్యవధి యివ్వాలి

విజయనగరం తాలూకా గ్రామోద్యోగుల అభ్యర్థన

విజయనగరం, ఏప్రిల్ 15

విజయనగరం తాలూకా గజపతి నగరం, దేవులపల్లి ఫిర్కాల గ్రామోద్యోగులు ఇటీవల ఫిర్కా అధ్యక్షులు శ్రీ ఎ. వి. నరసింగరావు గారి అధ్యక్షతను సమావేశమై 1367 ఫసలీ జమాబందీకి అవసరమైన ఆదేశాలను ప్రభుత్వం యివ్వలేదనీ, స్టేమనరీ ఫారాలుకూడా యింతవరకు యివ్వలేదనీ, ఇటువంటి పరిస్థితులలో తాము లెక్కలు తయారుచేయుట అసాధ్యమని తెలియజేశారు. జమాబందీకి నిర్దిష్టమైన ఆదేశాలను, అవసరమైన స్టేమనరీని వెంటనే యివ్వాలనీ, ఈలోగా రెండు నెలలు వాయిదా యివ్వాలనీ కోరారు.

ఆయుర్వేద ప్రవీణ డిప్లమోపరీక్ష ఫలితాలు

గుంటూరు, ఏప్రిల్ 15

గుంటూరులోని రామమోహన ఆయుర్వేద కాలేజీవారు మార్చిలో జరిపిన ఆయుర్వేద ప్రవీణ డిప్లమో పరీక్షలలో ఈ దిగువసంఖ్యలు గల వారు ఉత్తీర్ణులయ్యారు.

ఆఖరు సంవత్సరం : ద్వితీయశ్రేణి 15 మాత్రం; తృతీయశ్రేణి 142, 143, 144.

మూడవసంవత్సరం : 53 నుండి 59 వరకు.

ద్వితీయ సంవత్సరం : తృతీయ శ్రేణి 41, 42,43,45,48 నుండి 50.

ప్రథమ సంవత్సరం : తృతీయ శ్రేణి 20, 22 నుండి 27 వరకు, 29.

కాశ్మీరులోని చాంబాలోయపై పాకిస్థానీలు దాడిచేసిన ఫలితంగా ఇద్దరు మరణించారు.

మైకా కార్మిక స్త్రీలపై దౌర్జన్యం గురించి విచారణ

సైదాపురం, ఏప్రిల్ 15

కలిచేడు సీతారామా మైకాగనిలో పనిచేస్తున్న నల్గురు కార్మిక స్త్రీల అభ్యర్థనపై కేంద్ర లేబర్ ఇన్‌స్పెక్టరు ఈనెల 8 వ తేదీన కలిచేడు వచ్చి విచారణ జరిపారు. మార్చి 20 వ తేదీన ఉదయం తాము ఫ్యాక్టరీలో కూచుని యథాప్రకారం పని చేసుకుంటూండగా రెక్కలు పట్టుకొని తమ్ము బైటకీడ్చి వేసి కొత్తికూలీలను తీసుకొనివచ్చి కూచోపెట్టారని ఈ కార్మిక స్త్రీలు వాఙ్మూలాలు యిచ్చారు.

మాదిగ యీనాం మైకాగని కార్మిక వివాదం గురించి కూడా లేబర్ ఇన్‌స్పెక్టరు విచారణ జరిపారు.

మారిషస్‌దీవి ఆంధ్ర మహాసభ కృషి

ఆంధ్ర ప్రభుత్వము, ప్రజలు తగు సహాయం చేయాలని విజ్ఞప్తి

హిందూ మహాసముద్రంలో దాదాపు ఆఫ్రికాకు దగ్గరగా ఉన్న మారిషస్‌దీవులకు ఇంచుమించు వంద సంవత్సరాలక్రితం ఆంధ్రులు వలస వెళ్ళారు. అక్కడి ఆంధ్రుల భాష, నాగరికత కాపాడుటకు 1946 నుండి ఆంధ్రమహాసభ యేర్పడిపనిచేస్తోంది. ఆంధ్రమహాసభ సాంవత్సరిక సమావేశం ఈమార్చినెల్లోజరిగింది. డాక్టర్ సత్యేంద్రనాథ్ రామస్వామిపైడియ్య ఎం. బి. బి. ఎస్. అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. సభ మారిషస్ దీవులకు ముఖ్యపట్టణమైన పోర్టు లూయీలో జరిగింది.

ఆంధ్రమహాసభలో 1800 మంది సభ్యులున్నారు. సహాయంపొందేవారు 10 వేలమందివరకు ఉన్నారు. సభకు దేశమంతటా 41 శాఖలున్నాయి. 20 రాత్రి బడులను నడుపుతూ తెలుగు, హిందీ నేర్పుతున్నారు. శ్రీ యుతులు రామమూర్తి సన్యాసి, జగన్నాథంగార్లను మహాసభ పండితులుగా నియమించింది. వీరు శుభాశుభ కార్యాలు చేయిస్తారు. ఆంధ్ర సంస్కృతి చరిత్ర తత్వశాస్త్రాలగురించి ఉపన్యసిస్తారు. ఆంధ్రదేశంనుండి ఇక్కడి బాలబాలికలకు కావలసిన పాఠ్యగ్రంథాలను మహాసభ తెప్పించుతుంది. ఆంధ్రదేశంలో ఉన్న పత్రికలు, సమాచారాలు భారత ప్రభుత్వ కమిషనర్ ద్వారా తెప్పించుతుంది. ఆంధ్రమహాసభ గానసభలు, కచేరీలు జరిపిస్తుంది. మారిషస్ రేడియోస్టేషన్‌లో తెలుగులో వార్తలుచెప్పే శ్రీ ఎం. ఎస్. రామస్వామి. చక్కని సంగీత విద్వాంసుడు పండా సోకప్పడు, లక్ష్మయ్య, రామయ్య, కుమారి దమయంతి పైడియ్య, శ్రీమతి సరోజిని అప్పడు మొదలైనవారుకూడా బాగా పాడతారు.

త్వరలోనే పోర్టులూయిలో ఆంధ్ర మహాసభకు రు. 50 వేల ఖర్చుతో ఒక కార్యభవనంనిర్మించుకున్నారు. ఈ సంవత్సరం ఆఖరులోగా పని పూర్తిఅవుతుంది. భవనప్రారంభోత్సవానికి ఆంధ్ర నాయకులనెవరినైనా పిలవాలని అనుకుంటున్నారు.

ఆంధ్ర మహాసభ సాంవత్సరిక సమావేశంలో డాక్టర్ పైడియ్యగారు మాట్లాడుతూ 1956 లో తాను ఆంధ్రదేశం సందర్శించిన విషయాలను చెప్పారు. కర్నూలులో ఆంధ్ర ప్రభుత్వాధికారులతో జరిపిన సంప్రదింపులు గురించి తెలిపారు. బి. ఎ. చదివిన వారికి ఆంధ్రలో విద్యార్థి ఉచిత వేతనాలు కొన్ని యిస్తామని ఆంధ్ర ప్రభుత్వం తెలిపిందనీ, ఐతే మారిషస్‌దీవుల్లో బి. ఎ. చదివినవారు లేనందున ఎవరినీ ఆంధ్రకు పంపిన వీలుకలగలేదనీ అన్నారు. సీనియర్ కేంబ్రిడ్జి తత్సమమైన యోగ్యతలు కలవారికి ఆంధ్ర ప్రభుత్వం ఈ విద్యార్థివేతనాలు యివ్వడం సమంజసమని అన్నారు.

తెలుగుభాష, సంస్కృతి, చరిత్రలను ఇక్కడి ఆంధ్రులు అభ్యసించాలంటేఅందుకు ఆంధ్రప్రభుత్వం తగు సహాయం ఇవ్వాలని శ్రీ పైడియ్య విజ్ఞప్తిచేశారు. ఆంధ్రదేశ పర్యటనలో తనను ఆదరించిన వారందరికి కృతజ్ఞత తెలిపి మారిషస్ సోదరుల గురించి ఆంధ్రనాయకులు, సంస్థలు తగుశ్రద్ధ వహించాలని కోరారు.

శ్రీ సత్యేంద్రనాథ్ రామస్వామి పైడియ్యగారు మారిషస్‌లోనే పుట్టి పెరిగి మద్రాసు పచ్చయ్యప్ప, కళాశాలలో బి. ఎ. చదివి తర్వాత మద్రాసు మెడికల్ కాలేజీ ఎం. బి. బి. ఎస్. లో 1956 లో ఉత్తీర్ణులయ్యారు. కొంతకాలం ఇంగ్లండులో డాక్టరుగా పనిచేసి మారిషస్ ముఖ్యపట్టణమైన పోర్టులూయీలో ప్రభుత్వ డాక్టరుగా నియమించబడినారు. వీరుఇంగ్లండునుండి మారిషస్ వచ్చిన సందర్భంలో జనవరి 1958 లో మారిషస్ ఆంధ్రమహాసభ వారు సన్మానం జరిపారు.

ఆంధ్రమహాసభ నూతన సంవత్సర అధ్యక్షులుగా శ్రీ పైడియ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ గంగన్న వీరాస్వామి, కార్యదర్శిగా శ్రీ సీతారాం చిన్నయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ నర్సింహులు రామయ్య, కోశాధిపతులుగా శ్రీ నారాయణస్వామి లక్ష్మణరాయుడు, శ్రీ రామదుర్గన్న, అప్పలస్వామి గంగులు, ఆడిటర్లుగా శ్రీయుతులు నారాయణ నరసింగదాసు, రామస్వామి బుల్లిరామయ్యగార్లు ఎన్నుకోబడినారు.

ఆంధ్రులు ఈ దీవిలో అన్ని ప్రాంతాలలోను నివసిస్తూ చెరుకు ఎస్టేటులోను, గ్రామాల్లోను నివసిస్తున్నారు. గుడులు, బడులు కట్టుకొని తమ భాష, సంస్కృతి నశించకుండ కాపాడుకుంటూ వస్తున్నారు. 1946 లో ఆంధ్ర మహాసభ ఏర్పడినప్పటినుండి గుడులు, బడుల సంరక్షణ చూస్తోంది.

తిరుపతి మోటారు కార్మికుల కోర్కెలను అంగీకరించాలి

ఆంధ్రరాష్ట్ర మోటారు కార్మిక సంఘ ప్రముఖుల విజ్ఞప్తి

నెల్లూరు, ఏప్రిల్ 15

తిరుమల తిరుపతి దేవస్థానం మోటారు కార్మికుల కోర్కెలను ఇప్పటైనా అంగీకరించి వారు సమ్మెచేయవలసిన పరిస్థితులు లేకుండా చేయవలసినదిగా ఆంధ్ర రాష్ట్ర మోటారు కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చివుకుల వెంకట నరసింహం బి. ఏ., బి. ఎల్; సహాయ కార్యదర్శి శ్రీ వేలమూరు శ్రీనివాసరెడ్డిగార్లు ఒక సంయుక్త విజ్ఞాపన చేశారు.

విజ్ఞాపనలో వారిలా తెలియజేశారు:

ఈ నెల 20 వ తేదీ వరకు గడువు ఇచ్చి తిరుమల తిరుపతి కార్మికులువారి కనీస కోర్కెలను మేనేజ్‌మెంటు అంగీకరించని ఎడల సమ్మె చేయుట తప్ప వేరే గత్యంతరంలేదని నోటీసు ఇచ్చారు. పై విషయాలను ప్రభుత్వం, దేవస్థానం మేనేజ్‌మెంటుకు న్యాయముగా ఆలోచించవలసిందని మా విజ్ఞప్తి.

పారిశ్రామిక రంగములో వివాదం ఏర్పడినప్పుడు శాంతియుతముగాను, న్యాయపద్ధతిలోను పరిష్కారము చేసుకొనుట మేనేజిమెంటుకు కార్మికులకు ముఖ్య అవసరము. తిరుపతి తిరుమల ట్రాన్స్‌పోర్టు ప్రజోపయోగకరమైన సర్వీసు అగుటయేగాక భారతదేశములోని మారుమూలలనుండికూడా దేవుని దర్శనార్థం వచ్చేవారికి ఎన్నో ఇబ్బందులు కలుగవచ్చును. అట్టి సందర్భములో ఆరు మాసములలోపల ఒక రాజీకుదురుట, మేనేజ్‌మెంటువారు రాజీషరతులను అమలు జరుపకుండుట జరిగినదంటే మేనేజ్‌మెంటు కార్మికుల సమస్యలను పరిష్కారము చేయుటలో ఎంత జాప్యముచేస్తున్నదో అర్థం అవుతున్నది. కార్మికుల కోర్కెలు చాలాసబబుఅయినవికూడా. ప్రభుత్వయాజమాన్యములో పనిచేయు కార్మికులుపొందే కోర్కెలు తప్పవీరు అదనముగా ఏమీ కోరలేదు. దేవస్థానపుట్రస్టుబోర్డు చైర్మన్‌గా వున్న ఏ. సి. సుబ్బారెడ్డిగారు కార్మికరంగంలో పనిచేసి కొన్ని సమ్మెలు నడిపినవారు. తిరుపతి కార్మికులు సమ్మెచేస్తే నెల్లూరుజిల్లానుండి పోటీ కార్మికులను పిలిపించి బండ్లు నడిపిస్తానని ఆయన యిప్పుడు బెదిరిస్తున్నారట.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులైవుండి సోషలిస్టు సమాజాన్ని నిర్మిస్తామని చెప్పే కాంగ్రెసు నాయకులు ఇలా కార్మికులను బెదిరిస్తున్నారంటే వీరి బూటకపు సోషలిజం అర్థమౌతుంది. ఇప్పటికైనా కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు శాంతి వాతావరణమును నెలకొల్పుతారని ఆశిస్తున్నాను. దేవుని సొత్తు అనేక విధముల వ్యయపరచుచూ, దానధర్మములు చేయుచుటకంటే దేవాలయ ట్రస్టు బోర్డువారు శరీరకష్టము చేయు మోటారు కార్మికుల కోర్కెలను అంగీకరించుటం ఉచితము. తక్షణం ఈ సమస్యను పరిష్కారము చేయని ఎడల రాష్ట్రవ్యాపితంగా ఆందోళన జరిపి అవసరమైతే రాష్ట్రవ్యాపితంగా శాంతియుతంగా సమ్మెలు చేయుటకు మోటారు కార్మికులు వెనుకాడరని మేము తెలియజేస్తున్నాము. పైవిషయమును దేవస్థానం మేనేజ్‌మెంటు వారు, ప్రభుత్వము గుర్తించి 20 తేదీన జరగబోవు సమ్మె అవసరము లేకుండా చేయాలని, కార్మికుల కోర్కెలను అంగీకరించి శాంతి వాతావరణం నెలకొల్పాలని మేనేజ్‌మెంటు వారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

శాయిపేట గ్రామచెరువు గండి పూడ్చేపని

పంచాయితీకే యివ్వాలని అభ్యర్థన

శాయిపేట, ఏప్రిల్ 16

నెల్లూరుజిల్లా కావలి తాలూకా శాయిపేట గ్రామచెరువు గండిని పూడ్చే నిమిత్తం 20 వేల రూపాయలు మంజూరుచేశారని తెలుస్తున్నది. ఈ పనిని పంచాయితీ బోర్డుకు యివ్వవలసిందని గ్రామస్తులందరు కలసి తమ సంతకములతో కలెక్టరుగారికి, ఛీఫ్ యింజనీరుకు, సూపరింటెండెంట్ యింజనీరుకు, ఇరిగేషన్ శాఖామాత్యులకు అర్జీలు పెట్టారు. అదీగాక జిల్లా రైతుసంఘ కార్యకర్త శ్రీ దామా చెంచయ్యగారు ఈనెల మొదటివారంలో కలెక్టరుగారిని, సూపరింటెండెంటు ఇంజనీరు కార్యదర్శిని కలుసుకొని గండిపూడ్చి, అలుగు మరమ్మతు చేసినంతమాత్రానే సరిపోదనీ, కట్ట కొంత భాగము ఎత్తు పెంచి రివెట్‌మెంటు కట్టని యెడల, చెరువుకట్టలా మరి ఏ భాగములో నైనా గండిపడితే ఆశ్చర్యపడనక్కరలేదనీ అందువలన కట్టను గూడ మరమ్మతు చేయించాలనీ చెప్పారు. ఈ దఫా అయినా ఆపని పంచాయతి బోర్డుకు యిచ్చిన సకాలములో గట్టిగా చేసుకొంటామని చెప్పారు. అంతట వారు సాధ్యమైనంత వరకు పంచాయితీకే ఇవ్వప్రయత్నించుతామని చెప్పారు. ఈ గండి మరమ్మతు పనిని పంచాయితీకివ్వకుండా, టెండరు పిలవకుండా ఒక కంట్రాక్టరుకు క్రితంసారి యివ్వడం నిర్మించిన పదిహేను రోజులలో మరల తెగిపోవడం పాఠకులకు విదితమే.

కావలి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుపై ఫిర్యాదు

కందుకూరు అడిషనల్ జిల్లా పంచాయితీ ఆఫీసరు విచారణ

కావలి, ఏప్రిల్ 15

నెల్లూరుజిల్లా కావలి పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుపై పంచాయితీ సభ్యుడు శ్రీ అమీరాలీసాహెబ్, పట్టణంలోని మరికొందరు వ్యక్తులు చేసిన ఫిర్యాదులనుగురించి ఈ నెల 9 వ తేదీన కందుకూరు అడిషనల్ పంచాయితీ ఆఫీసరు విచారణ జరిపారు.

శ్రీ అమీరాలీ గారితో పాటు పట్టణ ప్రముఖులు శ్రీ పిన్నంరాజు సుబ్రహ్మణ్యశర్మ (కాలేజి తెలుగు పండితులు), శ్రీ వి. హనుమంతరావు (బి. ఏ. బి. ఎల్.), ఎలిమెంటరీ పాఠశాల మేనేజరు శ్రీ మాధవయ్య, మసీదు ముత్తవల్లిగార్లు సాక్ష్యమిచ్చారు. పంచాయితీ ఆఫీసరు ఆరవ వార్డు, రెండవవార్డులకు సంబంధించిన కొన్ని ప్రదేశాలను, అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పదవవార్డునుండి ఎన్నికైన శ్రీ పి. వి. సుబ్బారావుగారు కూడ విచారణలో పాల్గొన్నారు.

ఒక వ్యక్తి లైసెన్సు లేకుండా మాంసం అమ్ముకుండగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉపేక్షించారని, బోర్డు తీర్మానం సంవత్సరం క్రితమే ప్యాసైనా ఒకరోడ్డుపై పనిచేయించలేదని, పనివారల ప్రావిడెంట్ ఫండ్ డ్రా చేశారని, బోర్డుకు వచ్చిన సిమెంట్ కోటాను ఎక్కువ ధరకు ఇతరులకు అమ్ముకొన్నారని పంచాయితీ సభ్యుడు శ్రీ అమీరాలీగారు ఆరోపించారు.

బోర్డు ఉపాధ్యక్షుని ఇల్లు డ్రైనింగ్‌కు విరుద్ధంగా కట్టినప్పటికి, శ్రీ సాయిబాబా రైస్‌మిల్లు వారు పంచాయితీ స్థలాన్ని ఆక్రమించి ప్రజలకు ఇబ్బంది కలుగజేస్తున్నప్పటికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉపేక్షించారని, శ్రీ లేబాకు కృష్ణారెడ్డిగారి బంకును అన్యాయంగా ఎత్తివేయించారని పట్టణంలోని వ్యక్తులు కొందరు ఆరోపించారు.

విచారణలో కొన్నిహంశాలను గురించి ఆయా నిపుణులకు పంపుతానని, మిగతావాటిపై రిపోర్టు తయారు చేస్తానని ప్రంచాయితీ ఆఫీసరుచెప్పి వెళ్ళినట్లు తెలుస్తున్నది. ఫలితంకోసం పట్టణప్రజలు ఎదురు చూస్తున్నారు.

అంబేద్కర్ జయంతి

విశాఖపట్నం, ఏప్రిల్ 15

షెడ్యూల్డు జాతుల ఉద్యోగుల సంక్షేమ సంఘంవారు నిన్నటిరోజు విశాఖపట్నంలో డాక్టరు అంబేద్కర్ జయంతి జరిపారు.

శ్రీ ఉర్చన్నగారు అంబేద్కర్ ఫొటోను ఆవిష్కరించారు. రాత్రి పూట నిర్వహిస్తున్న పాఠశాలకు శ్రీమతి కె. వి. వెంకన్నగారు పుస్తకాలు, బలపాలు పంచిపెట్టారు.

లేఖలు

స్కూల్ ఫైనల్ పరీక్షాపత్రాలు

మహాశయా,

గత కొలదిసంవత్సరాలుగా స్కూల్ ఫైనల్ పబ్లిక్ పరీక్షల్లో కొన్ని ప్రశ్నాపత్రాలలో ప్రశ్నలు మరీ అవకతవకగా ఉంటున్నాయి. దీనికి మూలకారణమేమిటో మనం గమనించాలి. సెకండరీ విద్యాసలహా సంఘంలోగాని, యస్.యస్. యల్. సి. బోర్డులోగాని ప్రత్యక్షబోధనతో సంబంధంవున్న టీచర్లకు ప్రాధాన్యత, ప్రవేశం యివ్వకపోవడం. ప్రశ్నాపత్రాల నిచ్చేందుకు నియమింపబడు వారిలో "క్లాస్ రూమ్ టీచర్లు"కు భాగస్వామ్యమిచ్చి వారి సూచనలను గ్రహించాలి. ప్రతి సంవత్సరం ప్రశ్నాపత్రాలపై విద్యార్థుల అభిప్రాయాలు ఆయా హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులద్వారా తీసుకున్నచో వారి అభిప్రాయాలను మన ఆలోచనకు సహకారిగా చేసికోవచ్చు.

పరీక్షల్లో యివ్వబడే ప్రశ్నలు - ఆ ప్రశ్న లిచ్చినవారి తెలివితేటలను ప్రదర్శించేవిగా గాకుండా విద్యార్థుల తెలివి తేటలను కనిపెట్టడానికు ప్రయోగించేవిగా వుండాలి. ట్రిక్కులతో కూడిన ప్రశ్న పత్రాలుండవలసినదే గాని అవి ఆ ప్రశ్నాపత్రం యిచ్చేవారి ట్రిక్కుల పరిజ్ఞానాన్ని మాత్రమే కొలిచేవిగావుండరాదు. ప్రశ్నలన్నీ మరీ లేలికగా వున్నవి విద్యార్థులకు కడు నష్టమే. స్కూల్ ఫైనల్ సిలబస్‌కు సంబంధించిన ప్రశ్నలు గూడా తఱచు ప్రశ్నాపత్రాలలో ఉంటున్నాయి. దీనికి కారణం ప్రశ్నాపత్ర రచయిత ఆ సిలబస్‌ను క్షుణ్ణంగా చదవకపోవడం, దాని పరిమితిని అర్థం చేసికోకపోవడం. సాంఘిక శాస్త్రంలో నవీన చరిత్రమీద చేసే ప్రశ్నలు కేవలం విషయ సేకరణ, రాయబారులు, మంత్రుల పేర్లకు సంబంధించి వుంటున్నాయి. ఇది సరిగాదు.

ఒక ప్రశ్నాపత్రాని కివ్వబడిన కాలము - సామాన్య విద్యార్థి ఆ ప్రశ్నలను ఆ కాలంలో పూర్తిచేయుటకు అనువైనదిగా వుండాలి. కాలం తక్కువ ప్రశ్న లెక్కువగా వుండరాదు. తద్విరుద్ధంగాను ఉండరాదు. ప్రతి ప్రశ్నాపత్రంలోను ప్రతి ప్రశ్నకు మార్కులు అచ్చువేయడం అవసరం. ఆ మార్కులనుబట్టి జవాబు పెద్దది వ్రాయాలో చిన్నది వ్రాయాలో విద్యార్థికి అర్థమౌతుంది.

లెక్కలు, సైన్సు, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన ప్రశ్నలు ఇంగ్లీషులో వ్రాయబడి తరువాత తెలుగులోకి తర్జుమా చేయబడినట్లుగా వుంటున్నాయి. ఇది చాలఅన్యాయం. సాంకేతిక పదాలు సృష్టించినయెడల బ్రాకెట్లలో ఇంగ్లీషు మాటలివ్వబడాలి.

ఇక విద్యార్థుల జవాబు పుస్తకాలు దిద్దుటకివ్వబడే అధికారయుత జవాబులస్థితి మరీ గోడుగావుంది. ఈ అసంబద్ధాలకుగూడా కారణం చీఫ్ ఎగ్జామినర్లుగా వేయబడే వారిలో ఎక్కువభాగం రిటైరు కాబోయేవారు, బోధనలో ప్రత్యక్ష సంబంధం లేనివారుగా వుండటం. అధికారయుత జవాబులమీద సూచనలు పేపర్లుదిద్దే ఉపాధ్యాయులిస్తే వాటిని పరిశీలించేందుకు ఆమోదయోగ్యమైనవివుంటే అంగీకరించేందుకు అవకాశముండాలి.

స్కూల్ ఫైనల్ పేపర్లను దిద్దే ఉపాధ్యాయులకు ఆపేపర్లు చేర్చుటకు తక్కువకాలం, ఉపాధ్యాయులు పేపర్లు దిద్దుటకు ఎక్కువ కాలం నియమించడం చాలఅవసరం.

చివరిమాటగా మోడరేషన్ బోర్డును పునరుద్ధరించాలని ప్రార్థిస్తున్నాను. కాలేజిపరీక్షలకే ఈ బోర్డుఉండగా ఎస్. ఎస్. ఎల్. సి. కెందుకుండరాదు? మోడరేషన్ బోర్డును ఈ సంవత్సరంనుండే మరల అమలులోనికితెచ్చి జనరల్ లెఖ్కలు, సైన్సు పరీక్షాపత్రాలలో గల లోపాలవల్ల విద్యార్థులకు వచ్చే నష్టాన్ని నివారించవలసినదిగా విద్యాశాఖాధికారులను ప్రార్థిస్తున్నాను. ఇట్లు,

పి. శ్రీరామమూర్తి,
కృష్ణాజిల్లా టీచర్స్‌గిల్డ్ ఉపాధ్యక్షులు.

చేనేత కార్మికుల దుస్థితి

మహాశయా!

నల్లగొండ తాలూకాలో చేనేత కార్మికులు సరుకు

సుమత్రా యుద్ధరంగం:

పడాంగ్ రేవుపై అగ్నివర్షం

30 నౌకల ముట్టడి

జకార్తా, ఏప్రిల్ 16

మధ్య సుమత్రాలోని తిరుగుబాటుదార్ల స్థావరమైన పడాంగ్ రేవుపట్టణంపై ఇండోనేషియా నౌకాదళం పెద్ద ఎత్తున అగ్నివర్షం కురిపిస్తున్నట్టు తాజావార్తలు తెల్పుతున్నాయి.

ఈ నౌకా దళంలో 30 యుద్ధ నౌకలుకలవనీ, ఇవి తిరుగుబాటు దార్ల ఆధీనంలోనుల పడాంగ్ పట్టణానికి తీరప్రాంతంపైన అగ్నివర్షం కురిపిస్తున్నవనీ యుద్ధ సంగీతంనుంచి వార్తలు వస్తున్నవి.

తిరుగుబాటు దార్లు మరఫిరంగులతో నౌకా దళంపై కాల్పులు సాగిస్తున్నారు.

వెంగుళూరులో జెట్ ఫైటర్లు

సైనిక విషయాలపై లోక్‌సభలో వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

బెంగుళూరులో తయారవుతున్న జెట్ ఫైటర్ విమానాలు అనుకున్న ప్రకారం లేదా అంతకన్నా ముందే ఆకాశంలో ఎగిరే అవకాశం కలదని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో రక్షణ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

భారత సైనిక బలాలకు అందజేస్తున్న ఆయుధ సామగ్రి కాలపరీక్షంత మంచి రకం కానిమాట వాస్తవమేనని రక్షణ మంత్రి అంగీకరించారు.

సైనిక బలాలక్షీణి ప్రసంగిస్తూ సభ్యులు చేసిన ప్రసంగాలను రక్షణ మంత్రి హర్షించారు.

ఈ సరిహద్దు రక్షణలకు కనీసం కాపలసిన సైనిక బలాలు మాత్రమే భారతదేశానికి ఇప్పుడు కలవనీ, అందుచేత సైనిక బలాల సంఖ్యను తగ్గించటం ఏ మాత్రం సాధ్యం కాదనీ ఆయన వివరించారు. భారతదేశం తనంతతాను నిరాయుధీకరణ కార్యక్రమం చేపట్టితే, ప్రపంచమంతా అతన్ని అదర్శాన్ని పాటిస్తుందనటం సరికాదని ఆయన చెప్పారు.

సభలో వాగ్యుద్ధం

భారత సైనిక బలాల సహకారాన్ని కలిగిస్తూ కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించటం శోచనీయమని శ్రీ కృష్ణమీనన్ పేర్కొనగా నే, ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ గోలే అభ్యంతరం చెబుతూ తన ప్రసంగానికి మంత్రి అక్షేపం కల్పిస్తున్నారని తెలిపారు. దానితో సభలో కాలాపేపు ఉభయ పక్షాలమధ్య వాగ్యుద్ధం సాగింది.

భారతీయ సైనికులకు తాము దేని కోసం పోరాడుతున్నదీ కూడా తెలియదని శ్రీగోరే నిన్న తన ప్రసంగంలో విమర్శించారు.

రక్షణమంత్రి ప్రతిపక్షసభ్యులపై విసిరిన విసురులను ఉపసంహరించుకోవాలంటూ అనేకమంది ప్రతిపక్షాలు ఒక్కుమ్మడిగా లేచి, కేకలు వేశారు.

ప్ర. సో. పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా పదేపదే కోరిన మీదట, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ తన మాటలవల్ల ఇతరులకు కష్టం కలిగితే అందుకు తన విచారం వ్యక్తం చేస్తున్నానని చెప్పారు.

కేరళ ప్రభుత్వ సచివాలయంపద్ద

రివల్యూషనరీ సోషలిస్టు నిరాహారదీక్ష

త్రివేంద్రం, ఏప్రిల్ 16

కాట్రాంలోని విప్లవ్ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్‌కి అనుబంధ సంస్థల పట్ల కాట్రాప్రభుత్వం అనుసరిస్తున్న పాక్షిక దృక్పథానికి నిరసనగా ఈపటిమండి ప్రభుత్వ సచివాలయం ముందు తాను నిరాహారదీక్షపట్టనున్నట్లు రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ అధ్వర్యానవున్న విప్లవ్ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. కె. దివాకరన్ నేడు పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కొనసాగింపు

విజయవాడ, ఏప్రిల్ 16

విజయవాడలోని ఇండియన్ బ్యాంకు రెండు బ్రాంచీలలోనూ నేడు కూడా ఉద్యోగులు సమ్మె చేశారు. నూటికి నూరు మందీ సమ్మెలో పాల్గొంటున్నారు.

ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆదేశం ప్రకారం పోరాటాన్ని తుదిదాకా కొనసాగించాలన్న దీక్షతోనే ఉద్యోగులు సమ్మె సాగిస్తున్నారు.

కెనరాబ్యాంకు ఉద్యోగికి న్యాయం చేకూర్చాలి

విజయవాడ బ్యాంకు ఉద్యోగి సంఘాల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 16

స్థానిక బ్యాంకు ఉద్యోగుల సంఘ కార్యకర్తలలో ముఖ్యులుగా వున్న శ్రీ ఎస్. వి. రెడ్డిగారిని కెనరా ఇండస్ట్రియల్ బ్యాంకింగ్ సిండికేటు ఏజెంటు ఎట్టి నోటీసులేకుండా, కారణం చూపకుండా గ్రేడ్ యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా గత ఫిబ్రవరి నెలలో ఇక్కడినుండి గుంతకల్ శాఖకు బదిలీ చేశారు. ఆ బదిలీని మార్పించాలని స్థానికంగావున్న అన్ని ఇతర గ్రేడ్ యూనియన్ సంస్థలు, పురపాలక సంఘ అధ్యక్షు, ఉపాధ్యక్షులు, ఇతర ప్రముఖ పౌరులూ విజ్ఞప్తిచేసినా ఏమీ ఫలించలేదు. శ్రీ రెడ్డిగారు పెట్టిన నెలవుకు లోతంనష్టం చేశారు.

దీనిమీద ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్‌వారు ఒక విజ్ఞప్తిని అన్ని యితర శాఖలకు నేడు పంపించారు. బ్యాంకు ఉద్యోగులందరూ ఆందోళనచేసి ఈబదిలీని ఆపవలసిందనీ, పరిశ్రమలో అవిధంగా శాంతి భద్రతలు కాపాడవల్సిందనీ కోరుతూ టెలిగ్రాముల ద్వారా ఆందోళన చేయాలనికోరారు.

అంతకుముందు ఇంకో తీర్మానంలో విజయవాడ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్‌వారు ఈ విషయం వెంటనే పరిష్కరించి శ్రీ రెడ్డిగారికి జీతం వగైరాలు ఇవ్వకపోతే ఏప్రిల్ 24 నుండి కొంతమంది ఆ బ్యాంకు ఆవరణలో నిరశనవ్రతం ప్రారంభించాలని తీర్మానించారు. ప్రతి ఉద్యోగీ తన జీతంలో ఒక రూపాయి విరాళంగా ఇవ్వాలని కూడా తీర్మానించారు.

ఈ విజ్ఞప్తిమీద ఆంధ్రబ్యాంకు, సెంట్రల్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘ కార్యకర్తల సంతకాలు వున్నాయి.

చైనాలో కొత్తభారత రాయబారి

శ్రీ జి. పార్థసారథి నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ప్రస్తుతం జకార్తాలో భారత రాయబారిగా పనిచేస్తున్న శ్రీ జి. పార్థసారథిగారిని చైనాలో భారత రాయబారిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈయన మంగోలియాలో భారత రాయబారిగా కూడా పనిచేస్తారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తమ చిత్రాలకు రాష్ట్రపతిచే బహుమతుల ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడు 1957 లోని ఉత్తమ చిత్రాలకు బహుమతులను ప్రదానంచారు. ఈ సందర్భంలో విజ్ఞాన భవనంలో జరిగిన సభికు ప్రధాని నెహ్రూ, సమాచార శాఖ సినిమా నిర్మాతలు, ఫిలిం దర్శకులు, సినిమా నటీనటులు, సినిమా అభిమానులు హాజరయ్యారు.

హిందీలో కన్నడానికి అత్యుత్తమ చిత్రంగా ఎన్నికైన "దో ఆంఖే బారాహాత్" నిర్మాతలైన రాజకమల్ కళామందిర్ (బొంబాయి) వారికి రాష్ట్రపతి బంగారుపతకం సగౌరవంగా 20 వేల రూపాయలు బహుమతి యిచ్చారు. ఈ చిత్రానికి దర్శకుడైన శ్రీ శాంతారామ్‌కు అయిదు వేల రూపాయల బహుమతి ఇచ్చారు.

హిందూలయ పర్వతాల సౌందర్యాన్ని డాక్యుమెంటరీఫిలింగా తీసిన బర్మాషెల్ కంపెనీవారికి, దానికి దర్శకుడుగా వున్న శ్రీ మోహన్ భవానికి రాష్ట్రపతి బంగారు పతకాన్ని బహూకరించారు. నిర్మాతకులకు వెయ్యిరూపాయలు, దర్శకునికి వెయ్యి రూపాయలు నగదు బహుమతి యిచ్చారు.

తెలుగులో భాగ్యరేఖకు, తోడికోడళ్లకు యోగ్యతాపత్రాలు యిచ్చారు.

వివిధ భాషల్లోని చిత్రాలకు ప్రకటించిన బహుమతులనుకూడా రాష్ట్రపతి బహూకరించారు.

ఈ సందర్భంలో సమాచార శాఖ మంత్రి డాక్టర్ కేస్కర్ ప్రసంగిస్తూ ఉత్తమచిత్రాలను ప్రోత్సహించేందుకుగాను ఈ సంవత్సరం నగదు బహుమతులనుప్రవేశపెట్టామన్నారు.

కలకత్తా మేయరు ఎన్నిక

ఏప్రిల్ 18వ తేదీన

కలకత్తా, ఏప్రిల్ 16

కలకత్తా కార్పొరేషన్ మేయరు పదవికి ఈనెల 18 వ తేదీన ఎన్నిక జరుగబోతున్నది. ప్రస్తుతం మేయరుగా వున్న డాక్టరు త్రిగుణసేన్ కాంగ్రెసు టిక్కెట్టు పైన కార్పొరేషన్‌కు ఎన్నికైనప్పటికీ, ఈ సారి స్వతంత్ర అభ్యర్థిగా మేయరు పదవికి పోటీ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీ త్రిగుణసేన్ అభ్యర్థిత్వాన్ని కార్పొరేషన్‌లోని వామపక్షాల ఐక్య సంఘటనవారు బలపర్చ గలరని భావించబడుతోంది.

కార్పొరేషన్‌లోని అవినీతిని రూపుమాపటానికి మేయర్ త్రిగుణసేన్ చేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెసు వారులు ప్రతిఘటిస్తూ వచ్చారు. దానితో ఆయనకు విసుగుపుట్టి ఈ దఫా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిశ్చయించుకొన్నట్లు తెలుస్తోంది.

(ఐ. పి. ఏ.)

ఉద్యోగుల శిక్షణకు జాతీయ అకాడమీ

నెలకొల్పుతామని కేంద్ర హోం మంత్రి పండిత పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఉద్యోగుల నైపుణ్యాన్ని పెంచడంలోనూ, వారికీ ప్రజలకూ సత్సంబంధాలను కల్పించడంలోనూ తగు శిక్షణ నివ్వడంకోసం ఒక జాతీయ అకాడమీని నెలకొల్పడానికి ప్రభుత్వం సంకల్పించిందని నేడు లోక్‌సభలో హోంశాఖ పద్దులకు జవాబిస్తూ పండిత పంత్ పేర్కొన్నారు.

మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల నిర్మాణ సమస్యను ప్రస్తావించి దాదాపు పార్లమెంటు ఏకగ్రీవాభిప్రాయాన్ని పురస్కరించుకొనే ప్రస్తుత ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని నిర్మించామనీ అదెలా పని చేస్తుందో కొంతకాలం చూడవలసిన అవసరం వున్నదనీకూడా శ్రీ పంత్ చెప్పారు. అదెలా పనిచేస్తున్నదో చూడ్డానికి అవకాశం ఇవ్వడం అంటే దాన్ని విజయవంతం చేయడంకోసం అంతా సహకరించవలసి వుంటుందన్నమాట అని కూడా ఆయన అన్నారు.

తెనకు సంబంధించినంతవరకూ పెద్దకల్లా ఖరప్వాన్‌ల సమస్య ఇక లేదన్నారు. ఈ రెండు ప్రాంతాలు వీహారులో లీనమయ్యాయి. ఇవి తమ ప్రాంతాలనీ తమకు రావాలనీ బరిస్సావారు ఆందోళన చేస్తున్నారు. ఇక ఈ సమస్యను తిరగ తోడడమంటూ వుండబోదని శ్రీ పంత్ చెప్పారు.

బొంబాయి రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ అసంతృప్తిని గమనించడంలో ప్రభుత్వం విఫలమైందనీ బొంబాయిని భాషారాష్ట్రాలుగా విడగొట్టడంలోకూడా విఫలమైందనీ శ్రీ శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ ప్రతిపాదించిన కోత తీర్మానం 42-187 వోట్లతో వీగిపోయింది. పద్దును సభ వారు ఆమోదించారు.

కోత తీర్మానానికి పండిత పంత్ జవాబిస్తూ ప్రసంగిస్తూన్నంత సేపు సంయుక్త మహారాష్ట్ర మహా గుజరాత్ సభ్యులు అడుగడుగునా ఆయనను ప్రశ్నల వర్షంలో ముంచెత్తారు. ఇటీవల బొంబాయి రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెసు ఓడిపోయిన మాట నిజమేనని అయినా దానికి తానెక్కువ విలువ నివ్వడం లేదనీ శ్రీ పంత్ పేర్కొన్నారు. ద్విభాషా ఏకభాషారాష్ట్ర సిద్ధాంతం విషయంలో అభిప్రాయభేదాలున్నాయన్న విషయాన్ని మాత్రం తానంగీకరిస్తానన్నారు.

ఉపఎన్నికలు అనేక ప్రభావాలకు లోనవుతాయి. ఉపఎన్నికల్లో ఓటర్ల విశ్వాసం ప్రతిబింబితం కాదు. ఏమైనప్పటికీ పార్లమెంటులోని అన్ని వర్గాలవారు దేశంలోని అందరు జనమూ మెచ్చుకొన్న ద్విభాషా రాష్ట్ర పథకం అమలుకు చక్కని అవకాశం ఇవ్వడం అవసరం. ప్రతి పదేళ్ళకు జరిగే జనగణ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పును చెప్పవచ్చును.

నిర్ణీత సమయంలో ద్విభాషా రాష్ట్రాన్ని విడగొట్టకపోతే తాము ఇతరమార్గాలను చేతికవలసివస్తుందని యాష్లీ లాంటి విజ్ఞులు చెప్పడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టదలిస్తే అది రాజ్యాంగబద్ధంగా ప్రజాతంత్ర పద్ధతులలో జరగాలి. లేనిపక్షం మెత్తం ప్రజాతంత్ర వ్యవస్థకే దెబ్బ తగులుతుంది అని శ్రీ పంత్ అన్నారు.

చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులంతా ప్రభుత్వోద్యోగులపై పెట్టిన కొత్త నిబంధనలను విమర్శిస్తూ ప్రసంగించారు. ప్రభుత్వోద్యోగులు ఊరేగింపులలోనూ, ఆందోళనోద్యమాల్లోనూ, ప్రదర్శనాలలోనూ పాల్గొనరాదని కొత్త నిబంధనలలో వుంది. ఏర్పడిన ఆర్గనైజేషన్లలోగా ప్రభుత్వం గుర్తించని యూనియన్లలో కూడా ప్రభుత్వోద్యోగులు చేరరాదు. ఈ నిబంధనలను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

అయితే ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో పనిచేసేవారి విషయంలో ఈ నిబంధనలను సవరించే విషయాన్ని యోచిస్తామని శ్రీ పంత్ చెప్పారు. ప్రభుత్వోద్యోగులు తమ ఇబ్బందులను తొలగించుకోవాలంటే నిర్ణీతమైన పద్ధతులను మాత్రమే అవలంబించవలసి వుంటుందన్నారు. ఆఫీసుల్లో వుండవలసిన శాంతియుత వాతావరణానికీ వారు చేయవలసిన పనికీ ఆందోళనలూ, ప్రదర్శనలూ విరుద్ధం కనుక వాటిలో ఉద్యోగులు చేరడానికి వీల్లేదు అని శ్రీ పంత్ అన్నారు.

ఐక్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 16

ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించటానికి శిఖరాగ్ర సమావేశ మొక్కటే పరిష్కారమార్గమైన పక్షంలో, శిఖరాగ్ర చర్చలలో తాను తప్పకుండా పాల్గొంటానని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. శిఖరాగ్ర చర్చలవల్ల కొన్ని చిక్కులున్నవని తెలిసికూడా తాను అందుకు సిద్ధమవుతున్నానని ఆయన చెప్పారు.

క్రెంచి మంత్రివర్గ పతనం శిఖరాగ్ర సమావేశ చర్చలపై ఎటువంటి ప్రభావాన్ని కల్గివుంటుందని తానడుగగా తనకు తోడంలేదని కొన్ని ప్రశ్నలకు సమాధానంగా ఐసెన్‌హోవర్ చెప్పారు.

అమెరికా ఆర్థిక మాంద్యాన్ని గూర్చి చర్చించేటప్పుడు చిత్తశుద్ధి, వాస్తవికతలవుండాలని; ప్రతిసమస్యను గూర్చి 'స్పుత్నిక్ దృక్పథం'తో చూడకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫ్రాన్స్, ట్యునీషియా తగాదా పరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపుతున్న బ్రిటన్ అమెరికా మధ్యవర్తి సంఘం క్రెంచి మంత్రివర్గ పతనం వార్త వినగానే తన సమావేశాన్ని వాయిదా వేసింది. బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులిద్దరూ లేపు లండన్ వెళ్ళిపోతున్నారు.

మదనపల్లి హిందీ ప్రేమీమండలి సభ

మదనపల్లి, ఏప్రిల్ 15

మదనపల్లి హిందీ ప్రేమీమండలి చతుర్థ వార్షికోత్సవం ఈనెల 11 వ తేదీన దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారి అధ్యక్షతను జరిగింది.

స్థానిక వైద్యశాల సర్జన్ శ్రీ ఎ. వి. దేవిగారు పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రాలు, బహుమతులు పంచిపెట్టారు.

విద్యార్థులు "పురస్కార్" అను హిందీ నాటికను, యువజన సంఘంవారు "దొంగ" అను తెలుగు నాటికను ప్రదర్శించారు.

ఖమ్మం పట్టణంలో మే దినోత్సవసప్తాహం

ఖమ్మం, ఏప్రిల్ 14

ఖమ్మం పట్టణ కమ్యూనిస్టుపార్టీ, యువజన సంఘం, ఎఫ్. టి. యూ యూనియన్ కార్మిక సంఘాలకు చెందిన కార్యకర్తలు నిన్నటిరోజు పట్టణ యువజన సంఘ అధ్యక్షులు శ్రీ కమ్మకుల జోగయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఈ సంవత్సరం మే దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరపాలని నిశ్చయించారు.

మే దినోత్సవం ఖర్చులకుగాను ఈ రోజు ఒక గంటలో రు 180 లు వసూలైనాయి. కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరుడు ఒకరు రు 15 లు విరాళంగా ఇచ్చారు.

ఓడరేవులఅభివృద్ధికి ప్రపంచ బ్యాంకు రుణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కలకత్తా, మద్రాసు ఓడరేవుల అభివృద్ధి నిమిత్తం ప్రపంచ బ్యాంకువారు దాదాపు 20 కోట్ల రూపాయలకు సరిపడ రెండురకాలరుణాన్ని మంజూరు చేసినట్లు బ్యాంకువారు నేడు పత్రికలకు వెలువరించిన వార్తలో తెలియవచ్చింది.

ఈ రెండు రకాల రుణాల కాలపరిమితి 20 సంవత్సరాలా లుంటుంది. ఇందుకు నూటికి రు.5½ వడ్డీ. ఇందులో బ్యాంకు ప్రత్యేక నిధికి ఒక శాతం కమీషన్‌గా వసూలుచేయబడింది.





మంచిమార్గం

నిరాయుధీకరణ, పరస్పరాభివృద్ధి అని మెన్షికోవ్

న్యూయార్క్, ఏప్రిల్ 15

అమెరికా, సోవియట్ దేశాలు రెండూ నిరాయుధీకరణను సాగించి, పరస్పర వర్తకాన్ని పెంపొందించుకోవడం ఒక్కటే విజ్ఞతతో కూడిన మార్గం అని అమెరికాలోని సోవియట్ రాయబారి మైకేల్ మెన్షికోవ్ నేడు ఒక్కడ ఒక విందులో ప్రసంగిస్తూ అన్నారు. ఈ విందును న్యూయార్క్ ఆర్థిక క్లబ్బువారు ఏర్పాటుచేశారు. నేడు సోవియట్‌తో వర్తక ఒడంబడికలేకుండా మిగిలిఉన్న పెద్దదేశం ఒక్క అమెరికాయే అని మెన్షికోవ్ తెలిపారు. అమెరికా ఇలాంటి వర్తక ఒడంబడిక చేసుకోవాలనే అభిలాషను కనబరిస్తే సోవియట్ హర్షిస్తుంది.

"మనం ఒకరినొకరం అర్థం చేసుకుందాం. పరస్పరం వర్తకం చేసుకుందాం. నిరాయుధీకరణను సాగిద్దాం. ఇంతకన్నా మంచి మార్గం ఇంకేముంటుంది?" అని ఆయన అన్నారు.

కలకత్తాలో 100 మంది వ్యాపారస్తులఅరెస్ట్

కలకత్తా, ఏప్రిల్ 16

ఫార్వర్డు కాంట్రాక్టు చట్టాన్ని అతిక్రమించారన్న కారణంతో 101 మంది ఫార్వర్డు కాంట్రాక్టు వ్యాపారస్తులను గతరాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

ఇబ్బందులను తొలగించుకోవాలంటే నిర్ణీతమైన పద్ధతులను మాత్రమే అవలంబించవలసి వుంటుందన్నారు. ఆఫీసుల్లో వుండవలసిన శాంతియుత వాతావరణానికీ వారు చేయవలసిన పనికీ ఆందోళనలూ, ప్రదర్శనలూ విరుద్ధం కనుక వాటిలో ఉద్యోగులు చేరడానికి వీల్లేదు అని శ్రీ పంత్ అన్నారు.

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరుబలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ-2.